ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 07-04- 2026 సంపుటి: 17, సంచిక: 5, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

### కోహెడ పండ్ల మార్కెట్ పై బిఆర్ఎస్ నాయకులది

# దుష్ప్రచారం

**- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు సత్యదూరం**
**- చెడు ఆరోపణలు మాని, మంచి ఆలోచనలతో ప్రభుత్వం దగ్గరికి రావాలి**



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాకలం) :** కోహెడ ఫ్రూట్ మార్కెట్ భూముల అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, రాజకీయ స్వార్థం కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని మంత్రి తెలిపారు. కోహెడలో ప్రతిపాదిత ఫ్రూట్ మార్కెట్‌కు సంబంధించిన భూములను అమ్మే ఎలాంటి నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఆధునిక సదుపాయాలతో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని అన్నారు. ఈ మార్కెట్ అభివృద్ధికి రూ. 3087 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేశామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అది కేవలం రూ. 399.96 కోట్లకు మాత్రమే పరిమితమైందని గుర్తు చేశారు. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం కోహెడలో సర్వే నంబర్లు 507/2, 548/2లలో ఉన్న 178.09 ఎకరాల భూమిని పండ్ల మార్కెట్ కోసం కేటాయించినప్పటికీ,

తరువాయి 2వ పేజీలో...

### బాసర ఆలయ పునర్నిర్మాణానికి

# రూ.225 కోట్లతో శ్రీకారం

**నిర్మల్, ఏప్రిల్ 6 (ప్రజాకలం) :** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర సరస్వతి అమ్మవారిని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చదువుల తల్లి సన్నిధిలో వేద మంత్రోచ్చారణల మధ్య సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తన మనవడు రియాన్ష్‌కు అక్షరాభ్యాసం చేయించి ఓనమాలు దిద్దించారు. అనంతరం రూ.225 కోట్లతో చేపట్టనున్న ఆలయ పునర్నిర్మాణ పనులకు శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. తద్వారా, బాసర క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అంకురార్పణ చేశారు. దాదాపు గంటకుపైగా వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. భక్తుల సౌకర్యార్థం ఆలయ విస్తరణ పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అంతకుముందు, ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో రాగా, మరో హెలికాప్టర్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు వచ్చారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆలయమంతా వివిధ రకాల పుష్పాలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. పోలీసులు పలు అంచెల భారీ భద్రత ఏర్పాటు చేశారు. సాధారణంగా ముఖ్యమంత్రి వస్తున్నారంటే రాజకీయ నాయకుల హడావిడి ఉంటుంది. కానీ, సోమవారం అందుకు భిన్నంగా సాగింది. అగ్ర నేతలు తప్ప ఎవరినీ లోనికి అనుమతించలేదు. ఆలయంలో పర్యటన తర్వాత సీఎం బృందం ఆదిలాబాద్ జిల్లాలో కార్యక్రమానికి బయలుదేరి వెళ్లింది. సీఎం వెంట ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ జి.నగేశ్, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, నారాయణ రావు పటేల్ తదితరులున్నారు.



## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**- కుటుంబ సమేతంగా ఆలయ సందర్శన**

**మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే**

వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ఆ దిశగా కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. పదేళ్లలో గత పాలకులు చేయని పనులు తాము చేస్తున్నామన్నారు. కానీ ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఎంత సేపు బురద జల్లే ప్రయత్నమే చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ గడీల పాలన, రాక్షస పాలన రానివ్వమని సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాల సంస్కృతి కొనసాగిందన్నారు. ఎన్నో పోరాటాలు చేస్తేనే ప్రజా ప్రభుత్వం వచ్చిందని, అందుకే ప్రజా పాలన సంబరాలు చేసుకుంటున్నామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఆతర్వాత అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...

### జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మూడు మేయర్ స్థానాలూ

# గెలుస్తాం

### తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి

**రాష్ట్రంలో బీజేపీకి మంచి రోజులు రానున్నాయ్**
**పార్టీలో ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దు**
**బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు**



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాకలం) :** అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికలు.. ఇలా ఏ ఎన్నికలైనా బీజేపీ ఒంటరిగానే పోటీచేస్తోందని, అయితే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్కడి పరిస్థితులకు అనుగుణంగా స్థానిక నాయకులు నిర్ణయాలు తీసుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు చెప్పారు. తెలంగాణలో బీజేపీకి మంచి రోజులున్నాయని, పార్టీ ఎక్కడా పొత్తులకు పోదని పేర్కొన్నారు. తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. రాష్ట్రంలో రెండు పార్టీల పాలనను ప్రజలు చూసారు కాబట్టి.. ప్రజల వద్దకు వెళ్లి బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు, నాయకులందరూ ఇందుకు కలిసి పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమ వారం 47వ బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్‌రావు, శాసనమండలి బీజేపీ ఫ్లోర్‌లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి

తరువాయి 2వ పేజీలో...

### ఐదేళ్ల పదవీకాలంలోపు అర్హులందరికీ

# తులం బంగారం

**- తెలంగాణలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం**
**- కేరళ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాకలం) :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, దాంట్లో భాగంగా తులం బంగారం పథకాన్ని కూడా తీసుకొస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కొంత ఆలస్యం జరిగినా అర్హులైన ప్రతీ ఒక్కరికీ తులం బంగారం ఇస్తామన్నారు. ప్రభుత్వ కాలవ్యవధి అయిన ఐదేళ్లలోపు అన్ని హామీల్ని తప్పనిసరిగా అమలుచేస్తామని, ఆ తర్వాతే ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ తరఫున మంత్రి శ్రీధర్‌బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్ని వివరించారు. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌లా ఉండవని, చెప్పింది తప్పకుండా చేసి చూపుతామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### 200 ఎకరాల కోహెడ మార్కెట్ భూమిపై

# రేవంత్‌రెడ్డి కన్ను

**రూ. 3 వేల కోట్ల విలువైన భూమిని అనుయాయులకు కట్టబెట్టే కుట్ర**
**కోర్టు వివాదాల్లో ఉన్న 'దిల్' భూములను ప్రత్యామ్నాయంగా ఎలా ఇస్తారు?**
**ఫ్రూట్ మార్కెట్ కోసం రైతుల పక్షాన పోరాడుతాం : మాజీ మంత్రి హరీష్‌రావు**



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాకలం) :** ప్రతిరోజు 25 నుంచి 30 వేల మంది రైతులకు ఉపయోగపడే కోహెడ్ ఫ్రూట్ మార్కెట్ భూములను దళారుల కోసం అమ్మేస్తారా అని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల భవిష్యత్తు ముఖ్యమా ? నలుగురు ఐదుగురు వ్యాపారులు, దళారులకు కట్టబెట్టడం ముఖ్యమా అని ఆయన నిలదీశారు.

తరువాయి 2వ పేజీలో...

### పినరయి వ్యాఖ్యలకు

# సీఎం రేవంత్ కౌంటర్



**- 70 ఏళ్ల కేరళంతో మా 28 నెలల పాలనకు పోలికా?**
**- విజయన్.. మీరు చెప్పిన గణాంకాలన్నీ బీఆర్ఎస్ హయాంలోనివి**
**- కాంగ్రెస్ ముఖ్యమంత్రుల కృషిని మీ ఖాతాలో వేసుకోవడం తగదు**

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాకలం) :** "సుస్థిరాభివృద్ధిలో మాది అగ్రస్థానం.. మీది ఆరో స్థానం" ..అంటూ కేరళం సీఎం పినరయి విజయన్ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆ ఆరోపణలను లిఖితపూర్వకంగా ఖండిస్తూ... వాస్తవాలు, అధికారిక గణాంకాలతో తిప్పికొట్టారు. విజయన్ చెప్పిన తెలంగాణ గణాంకాలన్నీ 2023–24 సంవత్సరం నాటివని, అవి తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చివరి దశకు సంబంధించినవని సీఎం రేవంత్ గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 28 నెలలు అయ్యిందని, కేరళంలో విజయన్ సర్కారు 120 నెలలుగా అధికారంలో ఉన్నదని.. 70 ఏళ్ల కేరళం ప్రస్థానాన్ని తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు 28 నెలల పాలనతో పోల్చడం... విజయన్ వంటి సీనియర్ లీడర్ స్థాయికి తగదని పేర్కొన్నారు. ఈమేరకు.. ఆరు పేజీల సుదీర్ఘ లేఖను.. తన సంతకంతో సోమవారం విడుదల చేశారు. గత 60 ఏళ్లలో జరిగిన అక్కడి అభివృద్ధికి విజయన్, ఎల్డీఎఫ్ ప్రభుత్వం మాత్రమే కారణమని చెప్పడాన్ని

తరువాయి 2వ పేజీలో...

### కలం కౌంటర్



# బాసర ఆలయ పునర్నిర్మాణానికి రూ.225 కోట్లతో శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...

ప్రతిపక్షాలకు తాము రాజకీయ ప్రత్యర్థులమే మాత్రమని, శత్రువులం కాదన్నారు. తెలంగాణ అంటేనే దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా పిప్రి గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదిలాబాద్‌కు పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామని, యూనివర్సిటీ ఏర్పాటుకోసం త్వరలో ప్రణాళిక సిద్ధం చేస్తామని చెప్పారు. బాసర ఆలయ అభివృద్ధి కోసం రూ.225 కోట్లు మంజూరు చేశామన్నారు. దేశంలోనే బాసర ఆలయాన్ని గొప్ప ఆలయంగా తీర్చి దిద్దు తామన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ అభ్యర్థన వేరకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. నిర్మల్‌లో యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేస్తామ న్నారు. రెండు నెలలకు ఒకసారి ఆదిలాబాద్ జిల్లాకు వస్తానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. నిర్మల్ జిల్లా బాసర నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పిప్రి గ్రామానికి చేరుకున్న సీఎం ముందుగా జిల్లాలో రూ.1,238 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, శిలా ఫలకాలను ఆవిష్కరించారు. గతంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పిప్రిలో మొదలై ఖమ్మంలో విజయవంతంగా ముగిసిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. గతంలో తాను గూడాలలో తిరిగినప్పుడు గమనించిన సమస్యలను, ఇచ్చిన హామీలను ప్రస్తుతం ఒక్కొక్కటిగా నెరవేరిస్తున్నామన్నా రు. ఈ ప్రాంతంలో అందరికీ విద్య, వైద్యం అందాలని, 2030లోపు ఆదిలాబాద్ జిల్లాను అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా చూపిస్తాం అని హామీ ఇచ్చారు. అడవుల జిల్లా అయిన ఆదిలాబాద్‌లో అపారమైన ఖనిజ, వనరులు, సంస్కృతీ సంపదలున్నాయన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, సాగు నీటి సమస్యను ప్రస్కరిస్తామన్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ల సహకారంతో విమానాశ్ర యం కోసం కృషిచేశామని, జూన్ 2న విమానాశ్రయం పనులకు శిలాఫలకం వేసి పనులు ప్రారంభిస్తామని స్పష్టంచేశారు.

**నాటి పాదయాత్రతో ప్రజలకు దగ్గరయ్యా: డిప్యూటీ సీఎం భట్టి**

సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్రి గ్రామంలో బహిరంగ సభ నిర్వహణ సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అని, తన ఆలోచన కాదన్నారు. పిప్పిరి నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేపట్టి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఉంటారు, ప్రజలు చెప్పిన అనేక సమస్యలు విని ఉంటారు, వాటిని వెంటనే మంజూరు చేసి అమలుచేయాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం స్వయంగా చెప్పారని తెలిపారు. మండుటెండల్లో ఆనాడు తనతో నడిచి పాదయాత్రను విజయవంతం చేశారని గుర్తు చేశారు. ఈ సభ ద్వారా జిల్లాలో రూ.1,238 కోట్ల విలువైన పనులు అన్నిటికీ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇది ఒక రాజకీయ సభ కాదు.. ఆనాడు తను ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఈ సభ అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అధికారం లోకి రావడానికి రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తాయి కానీ అధికారంలోకి రాగానే మర్చిపోతాయి, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని యావత్ క్యాబినెట్ మేం పాలకులం కాదని, ప్రజా సేవకులు అని ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నామని తెలిపారు. అధికారం అంటే హోదా అని, అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన సీఎం రేవంత్‌రెడ్డికి గాని, డిప్యూటీ సీఎంగా నాకు కానీ మా క్యాబినెట్ సభ్యులకు గానీ లేదన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే 99% హామీలు అమలు చేసిన గొప్ప ప్రభుత్వం మాది అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలో నడుస్తున్నప్పుడు ఇల్లు లేదని 10 సంవత్సరాలుగా ఇల్లు కోసం గోడు వెళ్ళబోసుకుంటున్నామని అనేకమంది ఎన్నికల ముందు ఆవేదన వ్యక్తంచేశారు ఓవైపు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, మరోవైపు సీఎల్పీ నేతగా తాను పాదయాత్ర చేశామని గుర్తుచేశారు. 'ఆనాడు మాతో గోడు వెళ్ళబోసుకున్న ఆడబిడ్డల మాటలను దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి రాగానే 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం ఒక్కో ఇంటిని 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నాం. నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూ రుచేసి నిర్మాణాలు ప్రారంభించి చిత్తశుద్ధిని చాటుకున్న ప్రభుత్వం తమది' అని డిప్యూటీ సీఎం అన్నారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా 9 రోజుల్లోనే 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని, నిన్న ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, ఆది శ్రీనివాస్, విజయరమణ రావు, ఎంపీ గోడం నగేష్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు అనిల్ జాదవ్, పాయల్ శంకర్, ప్రేమ్‌సాగర్ రావు, వెడమ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విట్టల్, కేంద్ర మాజీమంత్రి వేణుగోపాలచారి, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహజాన్, అటవీశాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఐటీడీ ఏపీఓ యువరాజు మర్మట్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మూడు మేయర్ స్థానాలూ గెలుస్తాం

మొదటి పేజీ తరువాయి...

చంద్రశేఖర్ తివారీ, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ జాతీయవాదాన్ని ఎంచుకుందని, 1980 నుంచి ఇప్పటివరకు ప్రజలు బీజేపీని విశ్వసిస్తున్నారు కాబట్టే అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామన్నారు. నైతిక విలువలు, సేవాభావంతో రాజకీయాల్లోకి వచ్చామని, సేవ అంటే సంఘటన్.. సంఘటన్ అంటే సేవ అన్నారు. పార్టీకి 40 లక్షలకు పైగా సభ్యత్వం ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. దేశంలో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా.. ఎలాంటి ఇబ్బంది లేకుండా బీజేపీ పాలన సాగుతున్నదని చెప్పారు. కేం ద్ర ప్రభుత్వ సహకారం లేకుండా రాష్ట్రాలు అభివృద్ధి చెందవన్నారు.

**కార్యకర్తలు నాయకుల కష్టమే..**

పార్టీ ఎదగడానికి కోట్లాది మంది కార్యకర్తలు.. నాయకుల కష్టమేనని, పార్టీ సిద్ధాంతం, పార్టీ కోసం పనిచేసేవాళ్ళను చూసి నేర్చుకోవాలని, అందరం కలిసి మెలిసి పనిచేద్దామన్నారు. బాధ్యతలు కొందరికి ముందు.. కొందరికి తరువాత వస్తాయని, నిరుత్సాహపడవద్దు అని రాంచందర్‌రావు చెప్పారు. పార్టీ నాయకులపై, పార్టీ మీద మాట్లాడేటప్పుడు.. సోషల్ మీడియాలో మాట్లాడొద్దని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఏ అంశమైనా ఇంటర్నల్‌గా మాట్లాడాలని, అందరం ఏకమై ముందుకుపోదా మని, తాను కూడా మీలో ఒక కార్యకర్తనే అని అన్నారు. రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసి మూడు మేయర్ పీఠాలను గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్తలే బలగంగా, దేశహితమే పరమావధిగా ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. నాడు శ్యామాప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై నేడు పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల గొంతుకగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్టానికి ఎంతో సహకారం అందిస్తుందని, జాతీయ రహదారులు ఎవరి హయాంలో ఎక్కువ వచ్చాయో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలన్నారు. కేంద్ర సహకారం లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదన్నారు. ఖానాపూర్‌లో చైర్మన్ గెలిచామని, స్థానిక పరిస్థితులను బట్టి అక్కడి నాయకులు కొన్ని పార్టీలతో కలిసి వెళ్లాల్సి వచ్చిందని, అంతేగానీ భవిష్యత్తులో ఏ పార్టీతోనూ పొత్తులు పెట్టుకోబోమని అన్నారు. పదవుల కోసం పోరాడే పార్టీ బీజేపీ కాదని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. రాజకీయాల్లో ముఖ్యమైంది.. నైతిక విలువలు పాటించడమేనని, నా బంధువులు నా కుటుంబం అనికాకుండా.. నా దేశం నా సమాజం అనే ఆలోచ న చేయాలన్నారు. ఎమర్జెన్సీ సమయంలో అన్ని పార్టీలు ఏకమవ్వడంతో ఇందిరాగాంధీ ఓడిపోయారన్నారు.

**నిర్మాణాత్మకమైన పాత్ర: మురళీధర్‌రావు**

బీజేపీ కార్యకర్తలు విలక్షణమైన, ఇతర పార్టీ కార్యకర్తలు బిన్నంగా ఉంటారని బీజేపీ జాతీయనాయకులు మురళీధర్‌రావు అన్నారు. నాడు బీజే పీ సిద్ధాంతాలు దేశంలో నడవవు అన్నారని, ఆ పార్టీకి భవిష్యత్ ఉం టుందా అని వాళ్లన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యం బలోపేతం చేయడంలో ముందున్న పార్టీ అన్నారు. ప్రతిపక్షంలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషిం చిన పార్టీ అని, కాంగ్రెస్ చెప్పిందే జాతీయవాదం అంటే.. కాదని చూ పించిన పార్టీ బీజేపీ అన్నారు.

# కోహెడ పండ్ల మార్కెట్ పై బిఆర్ఎస్ నాయకులది దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కోహెడ మార్కెట్‌ను సమీకృతంగా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలనే లక్ష్యంతో, ఇప్పటికే కేటాయించిన భూమికి అదనంగా సర్వే నంబర్ 167/1లో ఉన్న 239 ఎకరాల భూమిని మార్కెటింగ్ శాఖకు అప్పగించేందుకు 23.02.2026న మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అదే సమయంలో అగ్రి ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి రైతు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. మాజీ మంత్రి హరీశ్ రావు కోహెడ మార్కెట్ స్థలాన్ని సందర్శించి "ఈ భూములను ఇతర సంస్థలకు కేటాయిస్తారు" అంటూ చేస్తున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని మంత్రి స్పష్టం చేశారు. ఇది ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయ ప్రయత్నమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, గతంలో రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని వ్యాఖ్యానించారు. త్వరలోనే కోహెడలో ఆధునిక సదుపాయాలతో అంతర్జాతీయ స్థాయి మార్కెట్ ఏర్పాటు చేసి, రైతుల ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే టీజీఐఐసీకి కేటాయించిన భూమిలో పండ్ల ఎగుమతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అంతర్జాతీయ ఎగుమతులకు మార్గం సుగమం చేస్తామని పేర్కొన్నారు. ఈ రెండు వేర్వేరు విధాలుగా మార్కెట్లు పనిచేస్తాయని, ఒకటి హోల్‌సేల్ వ్యాపారం కోసం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ పరిధిలో కొనసాగుతుందని, మరొకటి జాతీయ-అంతర్జాతీయ ఎగుమతుల కోసం ప్రత్యేకంగా పని చేస్తుందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, పండ్ల సాగును ప్రోత్సహించడం, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం కల్పించడం - ఇవే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# పినరయి వ్యాఖ్యలకు సీఎం రేవంత్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

రేవంత్ తప్పుబట్టారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం సాధించిన సమగ్ర, సమ్మిళిత, సంపూర్ణ ప్రగతి గురించి లేఖలో స్పష్టంగా వెల్లడించారు. కేరళంలో పేదరికం రేటు తగ్గడానికి కూడా 60 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాలూ చేసిన కృషి, గల్ఫ్ దేశాల నుంచి వచ్చిన విదేశీ మారక ద్రవ్య ప్రవాహాలే కారణమని స్పష్టం చేశారు. "తెలంగాణ ఏర్పడి కేవలం 12 సంవత్సరాలే అయ్యింది. అందులోనూ దాదాపు 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు సంయుక్తంగా సృష్టించిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రంలో 5.88 శాతం పేదరికం నమోదు అయింది" అని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ విజయాలు ఏమిటో యావత్ దేశానికి తెలుసని పేర్కొన్నారు. అక్షరాస్యత విషయంలోనూ పోలిక తెచ్చే ముందు.. రెండు రాష్ట్రాల భౌగోళిక, చారిత్రక నేపథ్యాలను, జనాభాను పరిగణనలోకి తీసుకుని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. కేరళంలో సార్వత్రిక అక్షరాస్యతకు కారణం కేవలం విజయన్ సర్కారు మాత్రమే కారణం కాదన్న విషయం గుర్తెరగాలన్నారు.

అలాగే తెలంగాణలో ప్రజారోగ్యానికి సంబంధించి తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. "దశాబ్దాలుగా యూడీఎఫ్, ఎల్డీఎఫ్ ప్రభుత్వాల హయాంలో ఆరోగ్యం, అక్షరాస్యత, పర్యాటక రంగాలలో కేరళం సాధించిన విజయాలను నేను ఎల్లప్పుడూ గుర్తించాను. ఒక సీనియర్ నాయకుడిగా నేను మిమ్మల్ని గౌరవిస్తాను. అందుకే 7న తిరువనంతపురానికి వచ్చి, మా ప్రభుత్వ 28 నెలల విజయాలకు సంబంధించిన సమాచారాన్ని మీకు తెలియజేస్తా. అదే సమయంలో కొన్ని విషయాలను స్పష్టంగా చెబుతున్నా. కేరళంలో మేధో వలసలు, పారిశ్రామిక స్తబ్దత, గల్ఫ్ దేశాల నుంచి వచ్చే డబ్బుతో సంక్షేమ పథకాల రూపకల్పనతో ప్రజలు సతమతమవుతున్నారు. మీరు పదేళ్లుగా అధికారంలో ఉండి, కొత్త పరిష్కారాలు కనుకుంటారని ఆశించారు. మీ రాష్ట్ర ప్రజలు సంక్షేమంతో పాటు అవకాశాలను కూడా సమతుల్యం చేసే ప్రభుత్వాన్ని ఆశిస్తున్నారు. పాత ఎల్డీఎఫ్ నమూనా కంటే కాంగ్రెస్ నమూనాను కోరుకుంటున్నారు.

కేరళం ప్రజలు అందమైన మలయాళీ భాషలో నాకు నేర్పిన మాటను, ఇప్పుడు నేను పూర్తి ఆప్యాయతతో మీకు చెబుతున్నాను. "నీ పో, మోనే విజయన్!"

# 200 ఎకరాల కోహెడ మార్కెట్ భూమిపై రేవంత్‌రెడ్డి కన్ను

మొదటి పేజీ తరువాయి...

ఈ సమస్య బీఆర్ఎస్ పార్టీదో, కాంగ్రె స్ పార్టీదో కాదని, ఇది రైతుల సమస్య అన్నారు. ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పనిచేయాలి.. దళారుల కోసం కాదని హితవు పలికారు. దళారుల కోసం కాకుండా లక్షలాది మంది రైతుల కోసం ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు సూచించారు. గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో ట్రాఫిక్ తగ్గించడానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ 200 ఎకరాల్లో ఈ మార్కెట్ ను నిర్మించాలని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయిం చిందని గుర్తు చేశారు. తాను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మంచిరెడ్డి కిష న్‌రెడ్డి నాతో కొట్లాడి రూ.10 కోట్లను ఫ్రూట్ మార్కెట్ కోసం చేసిన భూసేకరణలో భాగంగా ఇక్కడ రైతులకి ఇప్పించా రని తెలిపారు. రైతులకు డబ్బులిచ్చి 178 ఎకరాలు సేకరించామని, పక్కనే ఉన్న 22 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా కలిపి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకున్నామని చెప్పారు. అందులో భాగంగానే 2020 సంవత్సరంలో జీవో 11 ద్వారా ఈ మార్కెట్‌ను నోటిఫై చేశామని పేర్కొన్నారు. సోమవారం కోహెడ మార్కెట్‌ను హరీశ్‌రావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ తదితర నాయకులు పాల్గొనారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాం లో జీవో 216 ప్రకారం రూ.350 కోట్ల డబ్బులను మార్కెట్ కోసం బ్యాంక్ అకౌం ట్లో ఉ ంచడంతోపాటు ఎలా కట్టాలని అంతర్జాతీయ స్థాయి కన్సల్టెంట్లతో ప్లాన్ కూడా చేశామని గుర్తుచేశారు. రూ.1,000 కోట్ల ప్రణాళికతో డీపీఆర్ తయారుచేశామన్నారు. భవిష్యత్‌లో ఇక్కడే ఫ్లవర్ మార్కెట్, ఫిష్ మార్కెట్ రావాలని తీర్చిదిద్దామని, 100 ఏండ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌కు రూపకల్పన చేశామన్నారు.

**అమ్మడమే పనిగా పెట్టుకున్నారు..**

డబ్బులు రెడీ, భూమి రెడీ, డిజైన్, ప్లాన్ అంతా రెడీగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పని ముందుకు తీసుకపోకపోగా ఈ భూమిని అమ్మాలని, మింగే కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఈ భూమి దాదాపు 3 వేల కోట్ల విలువ ఉందని, ఈ భూమిని టీజీఐఐసీకి ఇచ్చి తమ వాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేరళ నుంచి ఎవరో వచ్చారని, లీలా హోటల్‌లో చాలా లీలలు జరిగాయని తెలుస్తోంది. వారు వచ్చి ఈ భూమిని చూసి వెళ్లారని సమాచారం ఉందన్నారు. ఇక్కడ భూములకు ప్రత్యామ్నాయంగా దక్కన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ లిమిటెడ్(దిల్) భూముల్లో మార్కెట్ కట్టిస్తామంటున్నారని.. కానీ ఆ భూముల జోలికి వెళ్లొద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. అందు లో మాకు వాటా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొట్లాడుతుందన్నారు. దిల్ భూ ములు వచ్చేది లేదు, మార్కెట్ కట్టేది లేదు. ఇది మాత్రం అమ్ముకొని దొబ్బతామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్ భూముల్లో ఎన్నో పంచాయితీలున్నాయని, అక్కడ ఇస్తామంటున్న 233 ఎకరాల్లో 33 ఎకరాలు ఓఆర్ ఆర్ కింద పోయిందన్నారు. 25 ఎకరాల్లో గుడి ఉందని, అక్కడ నుంచే రోడ్డు పోవడంతోపాటు అందులోనే 4 ఎకరాల్లో సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు ఉందన్నారు. దీనికి తోడు ఆ భూముల్లోనే 40 నుంచి 50 ఎకరాల్లో ఎస్సీ రైతులు పంట పండించుకుంటున్నారని తెలిపారు. ఇన్ని కిరికిరిలతోపాటు హౌసింగ్ బోర్డు వారు రూ. 1500 కోట్లు కట్టాలని మార్కెట్ శాఖను అడుగుతున్నారని చెప్పారు. మార్కెట్‌కు మంగళం పాడి భూములు ఖతం చేయాలని చూస్తున్నారని, ఈ భూములను బకాసురుల పరం చేసే కార్యక్రమిదని స్పష్టంచేశారు. అలాంటి భూ మి ప్రత్యామ్నాయంగా ఇస్తామంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి భూ ముల మీద కన్నుపడిందని, రేవంత్‌రెడ్డి భూముల చుట్టే తిరుగుతూ మాయం చేస్తున్నారని మండిపడ్డారు.

## యూసీసీ, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై

# అందరూ చర్చిస్తున్నారు




న్యూఢిల్లీ: ఉమ్మడి పౌరస్మృతి, వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి తమ ప్రభుత్వం పాజిటివ్ కోణంలో ఆలోచిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ పార్టీ అమలు చేయాల్సిన ఎజెండాల్లో ఆ రెండూ మిగిలి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే వీటి గురించి దేశ ప్రజలు సీరియస్‌గా ఆలోచిస్తున్నారన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వర్చువల్‌గా కార్యకర్తలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ వారిని టార్గెట్ చేసిందన్నారు. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అనేక బీజేపీ మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఆ రాష్ట్రాల్లో హింస అనేది రాజకీయ సంస్కృతిగా మారిందన్నారు. తమ మిషన్ ఇంకా కొనసాగుతోందని, ఉమ్మడి పౌరస్మృతితో పాటు వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి దేశంలో తీవ్ర చర్చ జరుగుతోందని, పాజిటివ్ కోణంలో ముందుకు వెళ్తున్నామన్నారు. వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కింద లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తారు. ఇక యూసీసీ కింద ఏ మతస్థులవారైనా పెళ్లి, దత్తత లాంటి ఇతర అంశాల్లో అందరికీ ఒకే విధంగా చట్టాన్ని రూపొందించనున్నారు. ప్రతి సవాల్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ కృషి చేస్తున్నట్లు ప్రజలు గుర్తించారని మోదీ అన్నారు. గతంలో పాజిటివ్ ఫలితాలు సాధించామని, భవిష్యత్తులోనూ పాజిటివ్ ఫలితాలు ఉంటాయన్నారు. బ్రిటీష్ కాలం నాటి వందల సంఖ్యలోని నల్ల చట్టాలను రద్దు చేశామని, ప్రజాస్వామ్య బద్ధంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించామని, జనల్‌క్యాటగిరీలో పేదల పిల్లలకు 10 శాతం కోటా, ట్రిపుల్ తలాక్, పౌరసత్వ సవర్ణ బిల్లు, అయోధ్యలో రామాలయ నిర్మాణం సంపూర్ణమయ్యాయి. బీజేపీ పార్టీ కార్యకర్తలు తమ స్వంత పార్టీని తల్లి తరహాలో చూసుకుంటారన్నారు. పార్టీ ఫౌండేషన్ డే అనేది రాజకీయ ఈవెంట్ కాదు అని, అది భావోద్వేగమైందన్నారు.

## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా, 6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు: రాహుల్

లాస్‌పేట్: అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరి కి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. లాస్‌పేట్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుం దని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చే రిలో నకిలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు. అన్ని కాంటాక్టుల్లోనూ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తీసుకుంటున్న వ్యవహారం అందరికీ తెలిసిందేనని, ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్‌గా మారిందని రాహుల్ విమర్శించారు. ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. కాగా, 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.



## భూములు ఎక్కడ ఉంటే అక్కడ

# గద్దల్లా వాలిపోతున్నారు

### రేవంత్ సర్కార్‌పై సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా

రంగారెడ్డి జిల్లా : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం అంతా భూముల చుట్టే తిరుగుతుందని అన్నారు. భూములు ఎక్కడ ఉంటే అక్కడ గద్దల్లా వాలిపోతున్నారని తెలిపారు. ప్రజలు ఏమైపోయినా మా ఖజానా నిండాలని కాంగ్రెస్ మంత్రులు భావిస్తున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా కోహెడ్ పండ్ల మార్కెట్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కోహెడకు పండ్ల మార్కెట్ వస్తే స్థానిక ప్రజలు బాగుపడతారని కేసీఆర్ భావించారని తెలిపారు. కానీ ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టాలంటే వేరే చోట స్థలం కేటాయించవచ్చు కదా అని ప్రశ్నించారు. మార్కెట్‌ను కాపాడుకోవడానికి అందరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు, స్థానికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**మార్కెట్ స్థలాన్నిపెద్దలకు కట్టబెట్టాలని చూస్తే ఊరుకోం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వార్నింగ్**

పండ్ల మార్కెట్ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ 170 ఎకరాల స్థలం కేటాయించారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మించాలని నిధులు కూడా కేటాయించారని పేర్కొన్నారు. ఆ మార్కెట్ స్థలంపై ఇప్పుడు రియల్ ఎస్టేట్ మాఫియా కన్ను పడిందని అన్నారు.

మార్కెట్ స్థలాన్ని పెద్దలకు కట్టబెట్టాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. మార్కెట్‌ను అభివృద్ధి చేసే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## అత్యవసర సమయంలో మున్సిపల్ సిబ్బంది రక్తదానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా కలం) కోరుట్ల పట్టణంలోని విజయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అంబారిపేట్ కు చెందిన జల అనే మహిళకు అత్యవసరంగా రక్తం అందించి పలువురి అభినందనలకు పాత్రుడయ్యాడు. జల చికిత్స కోసం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు రక్త దాత కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నగురి అనిల్ కుమార్ కు సమాచారం అందించారు. వెంటనే ఆయన స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం అందించారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన నగురి అనిల్ కుమార్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, విజయ హాస్పిటల్ డాక్టర్ రేగొండ రాజేష్ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది, పేషెంట్ బంధువులు అభినందించారు.

### జగదేవ్ పేట గ్రామంలో చురుకుగా
## కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు



ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామంలో తురుకుగా కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు సర్పంచ్ నల్ల తిరుపతి పాలకవర్గం ఆధ్వర్యం లో కొనసాతున్న సీసీ రోడ్ పనులు ఇచ్చిన మాట కోసం గ్రామ అభివృద్ధి బాటలో యువ వార్డ్ మెంబెర్స్ ఎర్రగొకుల శశికుమార్, శాతర్ల గౌరీశ్వరీ, అంకం సరస్వతి, వీళ్లకు సపోర్ట్ గా ఉన్న సర్పంచ్ నల్ల తిరుపతి ఉప సర్పంచ్ కోర్రి గంగయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీసావేణి హరీష్ వార్డ్ సభ్యులు రేగుల కోర్నేల్, దడాల కొమురయ్య, క్యాతం మల్లీశ్వరి, క్యాతం దీనాకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, క్యాతం రవి, సలాది ఆశీర్వాదం, మంచికట్ల శేఖర్, క్యాతం సాగర్, మంచికట్ల రాయమల్లు, అరిగేలా రామకృష్ణ, పాల్గొనడం జరిగిందని వార్డ్ సభ్యులు ఎర్రగొకుల శశికుమార్ తెలిపారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు..

మల్లాపూర్ ఏప్రిల్ 06 ( ప్రజా కలం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండలం పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున బిజెపి పార్టీ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా



బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సామాజిక లక్ష్యాల కోసం స్థాపించబడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఉన్నతమైన ఆశయాల సాధన కోసం పార్టీ వ్యవస్థాపకులు శ్యామప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ త్యాగాలను స్మరించుకుంటూ,నాటి నుంచి నేటి వరకు ఆదర్శవంతమైన నాయకుల జీవితాలను, నేడు మార్గదర్శనం చేస్తున్న నాయకత్వ లక్ష్యాలను మరోసారి నెమరు వేసుకోవడం జరిగింది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు లవంగ శివ,ప్రధాన కార్యదర్శి కాంతయ్య చారి ,సీనియర్ నాయకులు డబ్బా రాజారాము,గడ్డం నర్సిరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముస్కిరీ రాజ్ కుమార్, బూతు అధ్యక్షులు ఇల్లెందుల మనోజ్ కుమార్,ఎర్ర రాజు,రాజేందర్,భుక్య రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ టీజీఎన్పీడీసీఎల్ కార్యాలయం ముట్టడి

### - భారీగా తరలిరావాలని మల్ల కిషన్ రెడ్డి పిలుపు

పెద్దపల్లి,ఏప్రిల్ 06 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఉధృతమైంది. విద్యుత్ ఆర్టిజన్,ఆన్ మ్యాన్,మరియు పీస్ రేట్ మీటర్ రీడర్ల జెయింట్ జేఏసీ ఆధ్వర్యంలో నేడు వరంగల్‌లోని తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్



ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యుత్ సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిజన్ కార్మికులు,మీటర్ రీడర్లు మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల సాధనకు కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి తమ నిరసనను గళమెత్తాలని కోరారు. ముఖ్యంగా ఆన్ మ్యాన్,పీస్ రేట్ విధానంలో పనిచేస్తున్న వారికి న్యాయం జరగాలని,కార్మికుల కష్టానికి తగ్గ గుర్తింపు లభించాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని సబ్-స్టేషన్లు మరియు విభాగాల నుండి కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి,వరంగల్ కార్యాలయం వద్ద నిర్వహించే ఈ ఆందోళనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం సాగే ఈ పోరాటంలో కార్మికులంతా కదం తొక్కాలని,అప్పుడే యాజమాన్యం దిగివస్తుందని మల్ల కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

### ప్రజావాణి ఫిర్యాదులను
# త్వరగా పరిష్కరించాలి

### - పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ - ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 123



జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా కలం) ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 123 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి నియోజక వర్గ స్థానాన్ని పునరుద్ధరించాలి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా కలం) మెట్ పల్లి నియోజక వర్గ స్థానాన్ని పునరుద్ధరించాలని సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ కు నియోజకవర్గ పునరుద్ధరణ సాధన సమితి నాయకులు ఒక వినతి పత్రాన్ని అందించారు. 1952 నుండి 2009 వరకు కొనసాగిన మెట్ పల్లి నియోజక వర్గం 2005 లో జరిగిన నియోజక వర్గ పువ్వభజనలో మెట్ పల్లి నియోజక వర్గ స్థానాన్ని కోల్పోయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ నియోజక వర్గాలు, రాష్ట్రాలు అసెంబ్లీ నియోజక వర్గ స్థానాల పెంపు గురించిన పునర్విభజనను చేపట్టిన విషయం మనకు విదితమే. ఈ క్రమంలో మెట్ పల్లి అసెంబ్లీ నియోజక వర్గాన్ని పునరుద్ధరించాలని కోరారు. నిజాం కాలంలో మెట్ పల్లి జిల్లా కేంద్రంగా విలసిల్లిందని, నాందెడ్ వరకు మెట్ పల్లి జిల్లాగా కొనసాగిందని తెలిపారు. జిల్లా మహారాష్ట్రలోని న్యాయ స్థానం కూడా మెట్ పల్లిలో ఉండేదని అతిపెద్ద జాగేరుగా కొనసాగిన చారిత్రక నేపథ్యం కలిగి ఉ ఒదన్నారు. కాలంలో వచ్చిన రాజకీయ మార్పులలో పంచాయితీ సమితిగా, సబ్ డివిజన్ కొనసాగి మెట్ పల్లి



అసెంబ్లీ స్థానం నుండి ప్రాతినిత్సం వహించిన ఎందరో ఎమ్మెల్యేలు. మంత్రులుగా, ప్రతిపక్ష నాయకులుగా, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్లుగా కొనసాగి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందారన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన మెట్ పల్లి అసెంబ్లీ నియోజక కేంద్రంగా వెంటనే పునరుద్ధరించాలని నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ ఆధ్యక్షులు తోకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గుంటుక సదాశివ్, గుర్రాల విక్రం, నాంపల్లి గట్టయ్య తదితరులు ఉన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

### - మండల వైద్యాధికారి డాక్టర్ తాటిపర్తి శివాని
### - జగ్గాసాగర్ పీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా కలం)

గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ముఖ్యమని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నరేంద్ర, వైద్యాధికారిణి తాటిపర్తి శివాని సూచించారు. మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గ్రామ ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య, వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ నరేంద్ర, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తాటిపర్తి శివాని మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ చాలా ప్రభావవంతమైనదని తెలిపారు. ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. గ్రామ ప్రజలు తమ కూతుళ్ళ కు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. జగ్గాసాగర్ పీహెచ్‌సీ పరిధిలోని అర్హత కలిగిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

### - బడిబాట కార్యక్రమం నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామంతుల రవికుమార్



ఎండపల్లి, ఏప్రిల్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పడకల్ గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామం లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ, పాఠశాల లో అందుతున్న నాణ్యమైన విద్య, పాఠశాలలోని భౌతిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందుతున్న విశ్లేషణాత్మక జ్ఞానం, పాఠశాలకు సమకూర్చిన ప్రీ ప్రైమరీ సామాగ్రి, మధ్యాహ్న భోజనం, రాగి జావా పంపిణీ, ఉచిత యూనిఫామ్ లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్ ల పంపిణీ, బోధన అభ్యసన సామాగ్రి ద్వారా బోధన, ఆటలు, సాంస్కృతిక కార్య క్రమాల నిర్వహణ మొదలైన వాటి గురించి గ్రామస్తులందరికీ తెలియజేస్తూ ఇంటింటా బడిబాట ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి విద్యార్థి మన ప్రభుత్వ పాఠశాల లోనే చేర్పించాలని గ్రామస్తులు అందరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బెద్దల.ప్రవీణ్, ఉప సర్పంచ్ గాదె విజయ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు సామంతుల రవికుమార్, ఉపాధ్యాయులు మామిడి. సంతోష్, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ తిరుమల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### - గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 06 (ప్రజా కలం)

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందన్నారు.

## గోమాత సేవలో నిత్యసాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజా కలం) నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మెట్‌పల్లి పట్టణంలోని చెన్నకేశవనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న గోమాతలకు పండ్లను తినిపిస్తూ సేవా కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతలను ప్రేమతో సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. గోవులు భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, గోమాతను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి కలుగుతుందని డాక్టర్ రఘు అన్నారు. గోవులను కాపాడటం, వాటికి ఆహారం అందించడం వంటి సేవలు సమాజానికి మేలుకలిగించే పుణ్యకార్యాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొని గోసేవలో భాగస్వాములయ్యారు. డాక్టర్ రఘు సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు కోరారు.

## రద్దీ నియంత్రణకు పోలీసుల చర్యలు



సుల్తానాబాద్ఏప్రిల్06:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని,ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల ఎక్స్ రోడ్ నుండి పోలీస్ స్టేషన్ వైపు వెళ్లే మార్గాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ క్రమంలో పూసాల ఎక్స్ రోడ్ నుండి పోలీస్ స్టేషన్ వైపు వెళ్లే వారు, అలాగే పోలీస్ స్టేషన్ నుండి పూసాల ఎక్స్ రోడ్ వైపు వచ్చే వాహన చోదకులు చా చా నెహ్రూ విగ్రహం ముందు నుండి వెళ్లాలని సూచించారు. ఈ మార్పులను సుల్తానాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.చంద్రకుమార్,ట్రాఫిక్ ఎస్సై రాజవర్ధన్ స్వయంగా పర్యవేక్షించగా,పోలీస్ సిబ్బంది సిరికొండ అనిల్,దొంగల రమేష్,కూకట్ల విజయ్ కుమార్‌లు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియంత్రణకు పట్టణ ప్రజలు మరియు వాహనదారులు సహకరించాలని కోరారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన ఆర్.రాధ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అంతర్గాం మండలం విస్సంపేట గ్రామానికి చెందిన పి.కిట్టయ్య తాము బర్రెలు కాసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం

మంగళవారం, ఏప్రిల్ 7, 2026

# ఎగుమతులకు యుద్ధం సెగ

పశ్చిమాసియా యుద్ధ బీభత్సం అంతర్జాతీయ సరఫరా గొలుసులను చిన్నాభిన్నం చేసి చమురు, గ్యాస్ ఇతర కీలక అవసరాలు ఎవరికీ అందకుండా ఎంత కల్లోలం సృష్టిస్తోందో తెలిసిందే. భారతదేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి కావలసినవి కాకుండా ఆటంకాలు ఏర్పడి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి అమెరికా, యుఎఇ, సౌదీ అరేబియా, తదితర దేశాలకు ఎగుమతులు స్తంభించిపోతున్నాయి. దీంతో ఎగుమతిదారులకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. ఇతర దేశాలతో ముడిపడి ఉన్న మార్కెట్ వ్యవస్థ తలకిందులవుతోంది. తెలంగాణ నుంచి ఇతర దేశాలకు సంబంధించి మొత్తం పది ప్రధాన ఎగుమతి గమ్యస్థానాలలో అయిదు ప్రస్తుతం గందరగోళానికి గురవుతున్నాయి. అమెరికా, సౌదీ అరేబియా, కువైట్, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకు ఇప్పుడు తెలంగాణ నుంచి కీలకమైన పరికరాలు ఎగుమతికాక స్తంభించిపోతున్నాయి ఎగుమతి మార్కెట్లలో 50% ఈ విదేశీ మార్కెట్లపై నిమగ్నమై ఉంటున్నాయి. అత్యధికంగా ఎగుమతి జరిగే ప్రధాన దేశాల్లో అమెరికా 23.64 శాతం, యుఎఇ 11.74 శాతం, సౌదీ అరేబియా 6.74 శాతం వరకు ఎగుమతి వాణిజ్యంలో పాలుపంచుకుంటున్నాయి. ఇంకా చైనా 3.69 శాతం, ఫ్రాన్స్ 3.38 శాతం, బ్రిటన్ 2.72 శాతం, టర్కీ 2.32 శాతం, జెక్ రిపబ్లిక్ 1.95 శాతం, బంగ్లాదేశ్ 1.83 శాతం, కువైట్ 1.75 శాతం వరకు తెలంగాణతో వాణిజ్యం సాగిస్తున్నాయి. ఇప్పుడు ఈ దేశాలన్నీ యుద్ధ సంక్షోభంతో వాణిజ్య ఒప్పందాల్లో అనిశ్చితిని ఎదుర్కొంటున్నాయి. ఇంతవరకు ప్రతికూలతలు ఉన్నప్పటికీ, తెలంగాణ ఎగుమతుల పనితీరు పటిష్టంగానే సాగింది. 2023 24లో రూ. 1,16,182 కోట్ల విలువైన సరకుల ఎగుమతులు జరగ్గా, 202425లో రూ. 1,61,843 కోట్ల విలువైన ఎగుమతులు జరిగి 39.3 శాతం ఆధిక్యాన్ని చూపించాయి. ఎయిర్ క్రాఫ్ట్, స్పేస్‌క్రాఫ్ట్ విడిభాగాలు, ఫార్మాక్యూటికల్ ఉత్పత్తులు, ఆర్గానిక్ కెమికల్స్, ఎలక్ట్రిక్, ఇంజినీరింగ్ పరికరాలు తదితర ఎగుమతులు విరివిగా జరిగాయి. మరిన్ని కనుగొనండి ఎడిటోరియల్ విశ్లేషణ ఎయిర్ పోర్ట్ సేవలు పిల్లల పుస్తకాలు దీంతోపాటు వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు చెప్పుకోదగిన విధంగా ఎగుమతులు అవుతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి 500 రిజిస్టర్డ్ ఎగుమతిదారులు తెలంగాణలో ఉన్నారు. అయినప్పటికీ ప్రస్తుత సంక్షోభంతో గల్ఫ్‌దేశాలకు, ఇతర దేశాలకు ఎగుమతులు తగ్గుముఖం పడుతున్నాయి. వాణిజ్య ఒప్పందాలు ఇంకా ఖరారు కాకపోవడమే ప్రధాన కారణంగా అగ్రికల్చరల్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రాడెక్ట్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ) వెల్లడించడం గమనార్హం. నీతి ఆయోగ్ ఎక్స్‌పోర్టు సన్నాహక సూచిక 2024 ప్రకారం ఎగుమతుల్లో అన్ని రాష్ట్రాల కన్నా మొత్తం మీద తెలంగాణ ఎనిమిదో స్థానం వహించింది. లాజిస్టిక్స్ అండ్ సేఫ్టీ 2024 రిపోర్టు ప్రకారం తెలంగాణ ఎచీవర్స్ కేటగిరీలో ఉంది. అయితే రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో తీవ్ర అస్థిరతకు దారితీస్తోందని ఎగుమతిదారులు చెబుతున్నారు. తలకు మించిన భారంతో యూరప్ మీదుగా గల్ఫ్‌దేశాలకు నౌకల ద్వారా రవాణా చేస్తుండడం తమకు కష్టం అవుతోందని కొందరు చెబుతున్నారు. పశ్చిమాసియాలో సాధారణ పరిస్థితి ఏర్పడితేనే కానీ తమకు వెసులుబాటు లభించదని అంటున్నారు. ఇతర ఎగుమతిదారులు విమాన రవాణా ఛార్జీలు భరించలేక పోవడంతో ఇప్పుడు తమకు ఎగుమతి ఆర్డర్లు ఎక్కువగానే వస్తున్నాయని పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు నిర్బంధం ఉండడంతో ఇతర విభాగాలపై కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది. దుబాయ్, సౌదీ అరేబియా, కువైట్ దేశాలకు ఎగ్ పౌడర్, ఫ్రోజెన్ ఎగ్ లిక్విడ్ ఎగుమతి చేయడానికి ఇదివరకటిలా నౌకలు లభించడం లేదని దాంతో రవాణా ఛార్జీల భారం పెరిగిపోతోందని కొందరు ఎగుమతిదారులు ఆందోళన వెలిబుచ్చారు. హైదరాబాద్ కేంద్రంగా చాక్లెట్‌లు రవాణా చేసేవారు తమకు గతం కన్నా ఆర్డర్లు తగ్గాయని చెప్పారు. మరిన్ని కనుగొనండి వార్తల సబ్‌స్క్రిప్షన్ ఆధ్యాత్మిక కంటెంట్ స్థానిక పర్యాటక ప్యాకేజీలు ఇక పెట్రోలు నుంచి వెలువడే ఉప ఉత్పత్తులతో రసాయనాలు, ఎరువులు తయారు చేసే సంస్థలు తగిన ఉత్పత్తి చేయలేక మూతపడుతున్నాయి. ఫార్మాక్యూటికల్, సెమీకండక్టర్లు, డిటెర్జంట్, రంగులు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తుల తయారీకి కూడా ఆటంకం ఏర్పడుతోంది. దేశంలోని ఎరువుల ఉత్పత్తి గత నెల రోజుల్లో నాలుగో వంతు పడిపోయింది. ఇంధనం కొరతతో సూరత్ లోని వస్త్రాల తయారీ యూనిట్లు వారానికి ఐదు రోజులే పనిచేస్తున్నాయి. గుజరాత్ లోని సిరామిక్ హబ్‌గా ఉన్న మోర్బీలో మూడింట ఐదు వంతుల మంది కార్మికులు తమ పనులు సాగక ఇళ్లకు తిరిగి వచ్చేస్తున్నారు. సిరామిక్ బట్టీలను మండించడానికి ఉపయోగించే ప్రొపేన్ కొరతగా ఉండడమే దీనికి కారణంగా దీనికి కారణం. ఎల్‌పిజి గ్యాస్ లేక పెద్దపెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు మూతపడుతుండడం ప్రతిచోటా చూస్తున్నదే. గ్యాస్ సిలిండర్లకు వాస్తవానికి కొరత లేదని, అనవసరంగా ఆందోళనతో బారులు తీరి నిరీక్షించనక్కర లేదని ప్రభుత్వం ఎంత గట్టిగా చెబుతున్నా కృత్రిమ కొరత తప్పడం లేదు. బ్లాక్‌మార్కెట్‌లో అసలు ధరకు మూడింతలు ఎక్కువ చేసి విక్రయించడం పరిపాటి అవుతోంది. యుద్ధం మరికొన్ని వారాలు కొనసాగితే పరిస్థితి ఇంకా దారుణంగా మారుతుంది. అప్పుడు రేషనింగ్ చివరి మార్గం కావచ్చు. కొవిడ్ మహమ్మారిలా నిజంగానే అలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రపంచ దేశాలు ఒకరికి మరొకరు సహకరించుకోవడం, నిల్వలు అధికంగా ఉన్నవారు తోటి వారికి పంపిణీ చేయడం వంటి సమష్టి కార్యాచరణ పాటించక తప్పదు.

# వెల్గటూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ బీజేపి లో చేరిక



ఎండపల్లి, ఏప్రిల్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ--ప్రసాద్ సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపి పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా అంబారిపేటలో ఏర్పా టుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో మామిడిపల్లి విజయ-ప్రసాద్ సుమారుగా 100 మంది తన అనుచరులతో కలిసి బీజేపి పార్టీలో చేరారు భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజ కవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారం చేపట్టి నప్పటి నుండి పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంలో కొనసాగుతుందే తప్ప పార్టీకి అంకితభావం తో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని అందుకే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. 46 ఏళ్ల క్రితం కేవలం రెండు పార్ల మెంటు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు మూడు దఫాలుగా కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోడీ నాయ కత్వం లో అధికారం చేపట్టడం హర్షనీయమని గ్రామాల అభివృద్ధి బీజేపి పార్టీతోనే సాధ్యమని నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితుడనై బీజేపి పార్టీలో చేరానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో బీజేపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని రాబోయే రోజుల్లో రాష్ట్రం లో అధికారం చేపట్టేది బీజేపి పార్టీయేనని మామిడిపల్లి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు రావు హన్మంతరావు, నాయకులు తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, గోపినవేని గంగాచలం యాదవ్ మామిడిపల్లి రమేష్, ముచ్చర్ల రాజు, ఎర్రోజు శ్రీనివాస్, మామిడిపల్లి మధూకర్, మెడపట్ల శిరీష్, మామిడిపల్లి సత్తయ్య, ఆరెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ కోటపై కమలం జెండా ఎగురవేయడమే లక్ష్యం

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం - ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

దేశమే ప్రథమం సేవయే మార్గం అనే నినాదంతో ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం అట్టహాసంగా జరిగాయి.స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయల సిద్ధాంతాల స్ఫూర్తితో, ఏకాత్మ మానవతావాదం మరియు అంత్యోదయ లక్ష్యంతో పని చేస్తున్న బీజేపీ,నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని కొనియాడారు.కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రయాణాన్ని మొదలుపెట్టిన పార్టీ,నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతమాతను విశ్వగురువుగా నిలిపే యజ్ఞంలో కీలక పాత్ర పోషిస్తోందని,ఈ ప్రయాణంలో భాగస్వాములైన కార్యకర్తలకు,మద్దతుదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో



తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని,గోల్కొండ కోటపై కమలం జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు పర్శసమయ్య,మౌటమ్ నర్సింగం, భూషణవేణ శ్రీనివాస్ గౌడ్,తుడి రవీందర్,గానబోయిన రాజేందర్,పెండ్యాల కరుణాకర్,శివంగారి సతీష్,మొర మనోహర్,సత్యం,మేరుగు రవి,స్వాతంత్ర కుమార్, రాజవీర్, బండ కరుణాకర్,బొల్లం అనిల్, విజయ్ భాను,చేందర్,పెరక పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# ముప్పై నిమిషాల నడక ముప్పులేని జీవితం

## - ఆరోగ్య వారోత్సవాలకు ఘనంగా అంకురార్పణ




పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ డే ను పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈట్ రైట్ అవగాహన వాక్ థాన్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐటిఐ మైదానం నుండి జిల్లా ఆసుపత్రి వరకు సాగిన ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11వరకు జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే నేడు ఫుడ్ సేఫ్టీ డే,ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు.హోటళ్ల తనిఖీలతో పాటు హాస్టళ్లలో భోజనం వండే వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు.ప్రజలు సరైన ఆహారాన్ని,సరైన సమయంలో,సరైన మోతాదులో తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, జంక్ ఫుడ్ మానేసి ఆహారంలో పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలని సూచించారు.తక్కువ ఉప్పు,చక్కెర,నూనె వాడాలని,ఖరీదైన పండ్ల కంటే సీజనల్‌గా దొరికే పండ్లు తింటే మంచి పోషకాలు లభిస్తాయని పేర్కొన్నారు.ప్రతిరోజూ 30 నిమిషాల వ్యాయామం లేదా నడక ద్వారా మధుమేహం, రక్తపోటు,క్యాన్సర్, ఊబకాయం, రక్తహీనత వంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్,లయన్స్ క్లబ్ సభ్యులు బోడకుంట రామకృష్ణ,మీచాల సత్యనారాయణ, రేకులపల్లి శశాంక్,వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టె లక్ష్మయ్య,వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్,డాక్టర్ మమత,డాక్టర్ సంయుక్త,వివిధ పి. హెచ్.సిల వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు మరియు కస్తూరిబా,మైనారిటీ గురుకుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల శాఖ అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బస్తీల్లో గ్రామాల్లో పల్లెటూళ్లలో పేదవాడి భుజం భుజం కలిపి నడిచిన అని డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలనుండి, పండిట్ దీనదయాళ్ ఆలోచనలనుండి,అటల్ బిహారీ వాజపేయి ఆచరణ నుండి స్ఫూర్తి, అద్వానీ ఆందోళనలనుండి ఎదిగిన, నరేంద్రమోడీ దర్శనికతలో నడుస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అంటే కేవలం ఒక కుటుంబమో ఒక వ్యక్తో లేదా ఒక వర్గంకోసమో పనిచేస్తున్న పార్టీ కాదు అని ప్రతి ఒక్క భారతీయుడి ఆకాంక్షల సాకారం కోసం దేశం, ధర్మం మాత్రమే కేంద్రంగా పనిచేస్తున్న కార్యకర్తల సంఘటననే భారతీయ జనతా పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్



మండల ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి, ప్రధాన కార్యదర్శి దుస ప్రశాంత్, కిసాన్ మోర్చాఅధ్యక్షుడు బైరం రాజన్న ,దళిత మోర్చా,అధ్యక్షుడు గుంటుకుల జగదీష్ పట్టణ అధ్యక్షులు సంఘం కళ్యాణ్, బిజెపి సీనియర్ నాయకులు బైరం నారాయణ, కనుకుంట్ల రాంరెడ్డి ,మరికంటి రవి, బుర్రవేణి తిరుపతి సరసాని అనిల్ రెడ్డి, చెవులమధ్య కార్తీక్ ,ఒరగంటి రాకేష్, రాజకుమార్, భీమ జలపతి, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

సోషల్ మీడియా లో మతాల మధ్య రెచ్చగొట్టే విధంగా

# పోస్టులు పెడితే కట్టిన చర్యలు

## - ఇబ్రహీంపట్నం ఎస్ ఐ.జి.నవీన్ కుమార్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 06 (ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యొక్క వాట్సాప్ గ్రూప్ లలో గాని వ్యక్తిగత వాట్సాప్ స్టేటస్ లలో లేదా సోషల్ మీడియాలో గాని కులాల మధ్య మతాల మధ్య రాజకీయ పార్టీల మధ్య గానీ రెచ్చగొట్టే విధంగా గానీ కించపరిచే విధంగా గానీ ఎవరైనా పోస్టులు పెట్టినట్ల యితే అట్టి పోస్ట్ పెట్టిన వ్యక్తి పైన మరియు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ ల పైన కేసు నమోదు చేసి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది. ఇబ్రహీంపట్నం. ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

# అగ్రి సీడ్స్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాఠశాలకు 1,80,000 వితరణ

## - మేనేజర్ తో సహా డైరెక్టర్ల బృందానికి శాలువాలతో ఘనంగా సన్మానం

## - గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, పాఠశాల హెచ్ఎం చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో

ఎండపల్లి, ఏప్రిల్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ప్రాథమిక పాఠశాల కు అగ్రి సీడ్స్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాఠశాలకు 1,80,000 రూపాయలు ఇచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ గుల్ల పెల్లి మల్లేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం మేనేజర్ తో సహా డైరెక్టర్ల బృందానికి శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ అగ్రి సీడ్స్ వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజర్ సునీల్, అసిస్టెంట్ మేనేజర్ సవిత, ఏరియా ప్రొడక్షన్ డైరెక్టర్లు హరినాథ్, సదానందం, ఆనంద్ రెడ్డి, ఢిల్లేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, వార్డు సభ్యులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : మంత్రి అడ్లూరి



గొల్లపల్లి ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి సీఎంఆర్ ఎఫ్ 107 మంది లబ్ధిదారులకు రూ.28 లక్షల 6వేల విలువైన చెక్కులను చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాసా లక్ష్మీరాజం కు రూ.3 లక్షల ఎల్ ఓసీని సంక్షేమ శాఖ మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మజీద్, ఆర్.ఐ జీవన్, పీఏసీ ఎస్ చైర్మెన్ భీమా సంతోష్,పురపాటి రాజి రెడ్డి , పార్టీ మండల అధ్యక్షుడు ముస్కూ నిశాంత్ రెడ్డి, సర్పంచ్ దాసరి తిరుపతి, చిర్ర గంగాధర్, రెవెల్ల సత్తన్న, నేరెళ్ళ మహేష్,గంగన్న,తిరుపతి,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చర్లపల్లి గ్రామంలో ఎడ్లబండ్ల పోటీలు

## - మాదాసు బాపన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఎండపల్లి, ఏప్రిల్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామం లో సోమవారం రోజున ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ ఎడ్ల బండ్ల పోటీల లో మొదటి బహుమతి గెలుచుకున్న మితాన్స్ గౌడ్ గ్రామం కర్ణమామిడి, మొదటి బహుమతి దాత మాదాసు శ్రీనివాస్ ఆర్ఐ 20 వేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి గుండు మల్లన్న గ్రామం శెకల్ల, మాదాసు గంగయ్య పటేల్ గ్రామం చర్లపల్లి ఈ రెండు ఎడ్ల బండ్లు రెండు సమానంగా రావడంతో 2, 3వ బహుమతి కలిపి 25వేల రూపాయలను ఇద్దరికీ చెరి సమానం ఇవ్వడం జరిగింది 2,3వ బహుమతి బహుమతి దాతలు గ్రామ యువకులు అందరూ కలిసి 25వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య-మొగిలి తెలిపారు.



## నేడు జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



ఖమ్మం ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. తొలుత ఉదయం 10 గంటలకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో. వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం మూడు గంటల నుంచి ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. న్యూ లక్ష్మీపురం, వల్లభి, గంధసిరి గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. పమ్మి, కమలాపురం, బాణాపురం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ ఆరు గ్రామాల్లో బోర్ వెల్ లను ప్రారంభిస్తారు. ఈ మేరకు.. ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.

## ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

### - శంకుస్థాపన చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి
### - కైకొండాయిగూడెంలో ఆధ్యాత్మిక కోలాహలం



ఖమ్మం ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం కల్చరల్ :ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు.. ప్రముఖ వేద పండితుడు బాదంపూడి రామలింగేశ్వర శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యాహవాచనం తదితర క్రతువులను వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలని, ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పురోహితులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగటి శ్రీను, నాగటి ఉపేందర్, తుళ్లూరి మాధవరావు – కోటేశ్వరి దంపతులు, మద్దినేని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల నాగేశ్వరరావు, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, కొల్లు వెంకటేశ్వర్లు, పందుల తిరుపతిరావు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది.

## కాటారం డిఎస్పి ని కలిసిన టిప్పర్ యూనియన్ అసోసియేషన్



మల్హర్, ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిధి... మల్హర్ రావు మండల టిప్పర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ ను అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సన్మానించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులను పరిచయం చేశారు. బొగ్గు టిప్పర్ల రాకపోకలతో పాటు పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గిరినేని రాజేశ్వరరావు, నూతన అధ్యక్షులుగా లకావత్ సవేందర్, ఉపాధ్యక్షులు శనిగరం రమేష్, ప్రధాన కార్యదర్శి అజ్మీర రవి నాయక్, వాల శంకర్ రావు, పాల్గొన్నారు.

## ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు

(వరంగల్/పర్వతగిరి) ఏప్రిల్ 06, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి గ్రామ మాజీ గ్రామపంచాయతీ ఎలక్ట్రీషియన్ చిన్నపెల్లి ఐలయ్య ఇటీవల మృతి చెందగా ఈ వార్త తెలుసుకొని సోమవారం వారి నివాసానికి చేరుకొని ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు. ఈ సందర్భంగా మేడిశెట్టి రాములు మాట్లాడుతూ, పర్వతగిరి గ్రామానికి ఎలక్ట్రీషియన్ గా ఎన్నో సేవలు అందించిన ఐలయ్య గారి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. బాధలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు మనోధైరం చెప్పి ఎల్లపుడు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ వైస్ఎంపీపీ జూల్లపెల్లి గంగాధర్ రావు, మాజీ గ్రామ సర్పంచ్ గోనె సంపత్, మాజీ వార్డు సభ్యులు కాంటెమ్ ఏకాంతం, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు యండి సర్వర్, చిన్నమాధవ్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జూల్లపెల్లి దేవేందర్ రావు, మాజీ వైస్ సొసైటీ చైర్మన్ సందెల నవీన్, జూల్లపెల్లి సురేందర్ రావు, కాంటెమ్ సుధాకర్, కొండ వెంకటేశ్వర్లు, సింగారపు రమేష్, అక్కల రమేష్, యంఆర్పిఎస్ నాయకులు జిల్లా ధర్మయ్య, చిర్ర సునీల్, బొట్ల వెంకట్, చిన్నపెల్లి దేవేందర్, చిన్నపెల్లి ఎల్లయ్య, బొట్ల కుమారస్వామి, కందికట్ల గోపాల్, బరిగేల వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి వెంకన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆహార నాణ్యతపై రాజీ పడొద్దు

### గురుకులాల్లో వంటపై ప్రత్యేక నిఘా-100 శాతం మెనూ పాటించాల్సిందే - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ఏప్రిల్ 06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో సుమారు 12 వేల మంది విద్యార్థులు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్నందున,వారికి అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కేజీబీవీ, గురుకుల విద్యాసంస్థలు,ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆహార విషబాధ,వాంతులు, తాగునీటి సమస్యలు వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం చిన్న చిన్న విషయాలు కూడా సామాజిక మాధ్యమాల్లో పెద్ద సమస్యలుగా మారుతున్నాయని, రాజకీయ కారణాలతో అవి మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు.ఇటీవల మంచిర్యాల జిల్లాలో విద్యార్థులు బయట ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైనప్పటికీ,ప్రభుత్వ పాఠశాలలపై విమర్శలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వంటలో ఉపయోగించే కూరగాయలు,గుడ్లు,మాంసం వంటి పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయాలని,వంట విధానం,పదార్థాల నాణ్యతపై వంట మనుషులు అత్యంత జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మాంసాహార వంటకాలు మరింత శ్రద్ధతో తయారు చేయాలని సూచించారు.విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత,ముఖ్యంగా గోర్లు వంటి అంశాలపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున,వంట ప్రక్రియలో ద్విగుణిత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచి,చెల్లింపులు సమయానికి చేస్తున్నందున,నిర్ణయించిన మెనూను ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం పాటించాలని,అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఒకే సాధారణ మెనూను అమలు చేయాలని ఆదేశించారు.గత ఏడాది ముత్తారం కేజీబీవీలో జరిగిన ఆహార విషబాధ ఘటన పునరావృతం కాకుండా,ప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలని వంట మనుషులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందించిన నిర్విరామ సేవలకు
# ప్రత్యేక ధన్యవాదాలు

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### - దీర్ఘకాలంగా ప్రభుత్వ సేవలు అందించి రిటైర్ అయిన వారికి ఘనంగా వీడ్కోలు

ఖమ్మం ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్ )

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించి, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.లిమార్చి నెలలో పదవీ విరమణ పొందిన (8) మంది ఉద్యోగుల కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొని ఉద్యోగుల సేవలను కొనియాడారు.ఖమ్మం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. అరుణ్ కుమార్, మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. జయదాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిపిఎంఓగా పని చేసిన ఎండి. అఫ్జల్ మియా, ఎంపిహెచ్ఈఓ గా పనిచేసిన ఎంవి. నరసింహా రావు, ట్రైబల్ శాఖ పరిధిలో హెచ్ పిగా పని చేసిన ఎస్.కే. ఆసిఫ్ మియా, హౌసింగ్ శాఖ కొణిజెర్ల ఏఈ గా పని చేసిన ఇమ్మడిశెట్టి ఉమేశ్వర్, రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం లో చైన్ మ్యాన్ గా పనిచేసిన డి. అమృతమ్మ, ఎస్సి సంక్షేమ శాఖ పరిధిలో ఓఎస్ గా పని చేసిన డి. ఎలిశమ్మ లిపదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలు నిర్విరామంగా అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



పదవీ విరమణ తర్వాత జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కారుమంచి శ్రీనివాసరావు, రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్ )

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన కే. నరేందర్ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58 ప్రకారం ఎస్సీ కాలనీ లో ఇండ్ల స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని, స్థలం పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. దేవిశ్రీ, సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 548 లో తమ అత్తమామకు భూమి ఉందని, అత్తమామల మరణాంతరం తన భర్త కూడా మరణించారని, ఆ భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమ భర్తకు రావలసిన నష్టపరిహారం తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ జి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం బద్రుతండ, ఒంటి గుడిసె గ్రామ ప్రజలు గ్రామ పరిధిలో గుట్టల నుండి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూగర్భ శాఖ సహాయ సంచాలకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కారుమంచి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి నూతన ఎమ్మార్వో రామ్ ప్రసాద్‌కు సత్కారం



పాలేరు ఏప్రిల్ 06(ప్రజా కలం న్యూస్ )

నేలకొండపల్లి మండలానికి నూతనంగా నియమితులైన ఎమ్మార్వో రామ్ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వున్నాం బ్రహ్మయ్య , జిల్లా మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాస్ రావు ,నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి , కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదా రెడ్డి , తిరుమలాపురం సర్పంచ్ ప్రవీణ్ , 7వ వార్డ్ మెంబర్ ఎలమంద , జిల్లా నాయకులు రేణు బాబు , పద్మారావు, చందర్ తదితరులు హాజరై నూతన ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి కలిసి పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

## అంగన్వాడిల్లో పిల్లలకు
# పోషకారం అందించాలి

### - సర్పంచ్ బండి స్వామి...



మల్హర్, ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రమైన తాడిచెర్ల లోని అంగన్ వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పోషకాహారం అందేలా సిబ్బంది కృషి చేయాలని తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి అన్నారు. సోమవారం తాడిచెర్ల వ అంగన్వాడీ సెంటర్లో తనిఖీలు చేశారు. టీచర్ ఆయా సమయపాలన పాటిస్తున్నారా లేదాని ఆరా తీశారు. రోజువారి రిజిస్టర్లను తనిఖీలు చేశారు. చిన్నారులకు, బాలింతలకు గర్భిణులకు ప్రభుత్వం అందించే పోషక ఆహారాలను అందించాలని ఆదేశించారు. అనంతరశీ చిన్నారులకు, బాలికలకు, బాలామృతం పల్లి పట్టీలు అందజేశారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు

### - మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాలతో 50 కేజీల బియ్యం పంపిణీ - ప్రజాసేవే లక్ష్యమని స్పష్టం



ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 3వ డివిజన్‌లో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కొండేటి లచ్చమ్మ కుటుంబాన్ని స్థానిక నాయకులు పరామర్శించారు. మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ఆదేశానుసారం 3వ వార్డు కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు బాధిత కుటుంబాన్ని సందర్శించి, వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన డివిజన్ ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు డివిజన్ అధ్యక్షుడు కొండేటి సుధాకర్‌తో పాటు డివిజన్ నాయకులు ఐత ఎల్లయ్య, గబ్బేట బాబు, బాల్లే రమేష్, కొండేటి రాజు, ఎండీ మైబెల్లి, ఎండీ యాకుబ్ అలీ, కొండేటి భాస్కర్, కొండేటి శ్రీనివాస్, జలగం నర్సయ్య, జలగం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏడీఏ కోక్యానాయక్ కు ఘన సన్మానం

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

పాలేరు ఏప్రిల్ 06 ( ప్రజా కాలం న్యూస్ )

కూసుమంచి మండలంలోని గతంలో ఏడీఏగా పనిచేసే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కారం చేసుకుంటూ ప్రజల మనలను పొందిన ఏడీఏ కోక్యా నాయక్ ఇటీవల కాలంలో ఎదులాపురం మున్సిపాలిటీ ఏడిఏ గా బదిలీపై వెళ్లిన సంగతి పాఠకులకు విధితమే. వారికి సోమవారం నాయకన్ గూడెం ఫంక్షన్ హాల్ లో రైతుల ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఏడిఏ వెంకన్న కూసుమంచి మండల మాజీ ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్



నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, మండల నాయకులు కంచర్ల వీరారెడ్డి, వీరన్న మాజీ ఎంపీటీసీ సభ్యులు లింగారెడ్డి, సర్పంచులు సైదమ్మ, కొండలరావు, నరేష్, రైతులు కూసుమంచి మండల విద్యుత్ ఏఈలు, సిబ్బంది, పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

**-పర్వతగిరి, ఏనుగల్లు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం**
**-క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర**
**-దళారులను నమ్మొద్దని ఎమ్మెల్యే నాగరాజు సూచన**



ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /పర్వతగిరి) వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలో రైతులకు తమ పంటకు గిట్టుబాటు ధర లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. జిల్లా మార్క్‌ఫెడ్ సహకారంతో పర్వతగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో అలాగే ఏనుగల్లు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం రైతు పక్షపాత విధానాలతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించాలని సూచించారు. ఈ కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 2400 కనీస మద్దతు ధర అందుబాటులో ఉంటుందని తెలిపారు.

కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పంట తూకం, చెల్లింపులు తదితర ప్రక్రియల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతు కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గ్రామ సభ గ్రామ అభివృద్ధి నా ఎజెండా - సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య**

సైదాపూర్ : సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామ సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ ను నిర్వహించారు సర్పంచ్ రాయి చెట్టి చంద్రయ్య మాట్లాడుతూ వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో నూతనంగా 27 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి అని అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి అయ్యేలా చూస్తాము అని అర్హులు అయిన ప్రతి ఒక్కరికి వితంతు పింఛన్ వికలాంగుల పింఛన్ వృద్ధాప్య పింఛన్ అందేలా చూస్తాము అని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పదవ తరగతి పిల్లలతో పాటు 11వ తరగతి 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుంది అని విద్యార్థులకు టిఫిన్ కూడా పెట్టడం జరుగుతుంది అని తెలిపారు గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఒకటి 5 కోట్ల కుటుంబాలకు ఐదు లక్షల జీవిత బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఈ యొక్క పథకం ఉద్దేశం వ్యవసాయ భూమి లేకపోయినా ఇంటి యజమాని చనిపోయినప్పుడు ఐదు లక్షల జీవితం భీమ వర్తిస్తుంది అని వ్యవసాయ భూమి ఉన్న వారికి కూడా ఈ యొక్క పథకం వర్తిస్తుంది అని సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య తెలిపారు స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం తిరుపతి మాట్లాడుతూ మహిళ సంఘాలు 20 గ్రూపులు కోటి 16 లక్షల 64 వేల రూపాయలు వడ్డీ లేని రుణం ద్వారా తీసుకున్న 15 గ్రూపులకు 6, లక్షల 11,000 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య, ఉప సర్పంచ్ సులోచన, స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం తిరుపతి, కార్యదర్శి కొండల్ రెడ్డి,వార్డు నెంబర్లు వేముల సుమలత, బత్తుల మోహన్, బత్తుల స్రవంతి, ఎర్రల శంకర్, గుర్రం కుమారస్వామి, దయ్యాల శ్రీనివాస్, చంద్రమౌళి,ఏ ఎన్ ఎం,స్వర్ణలత, ఆశ వర్కర్ ఎర్రల శ్యామల, అంగన్వాడీ టీచర్ అమరావతి,స్కూల్ టీచర్ విష్ణు, ఎలక్ట్రిసిటీ లైన్మెన్ శ్రీకాంత్, మహిళా సంఘం అధ్యక్షురాలు భాష వేణి లీల, రాయిశెట్టి రజిత,వి ఓ ఏ రజిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సామాన్యుడి ముంగిటకే సర్కారు పాలన

**- కొడవటూరు గ్రామ సభలో సరికొత్త అధ్యాయం**

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడవటూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ ప్రజా పాలనకు ఒక నిలువుటద్దంగా నిలిచింది. సర్పంచ్ నీల కవిత మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నేరుగా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను విన్నారు. గతంలో ఏవైనా పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు రావడం శుభపరిణామమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రతి అర్హ కుటుంబానికి పారదర్శకంగా అందడమే ఈ 99 రోజుల లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టమైంది. ముఖ్యంగా గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్య, వైద్యం మరియు వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఈ ప్రణాళిక ఒక వేదికగా మారింది. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పాలనలో వేగం పెరిగిందని, దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు.

# ప్రజా సేవలో ధన్యజీవులు

రేణిగుంట : రేణిగుంట మండలం, రేణిగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పదవీ విరమణ మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీ సర్పంచిగా కొనసాగిన నాగేష్ తో పాటు వార్డు సభ్యులు ఖాదర్, ఇన్నా, రాజేష్, మణి, చైతన్య, చైతన్య తల్లి ఈ రోజు తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా రేణిగుంట ఎంఏ జబ్బర్ ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ షేక్ ఫరీద్ బాబా ఆధ్వర్యంలో వీరికి ఆత్మీయ అనుబంధంతో ఘనంగా సన్మానం నిర్వహించారు. సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, విరామం లేకుండా సేవలందించిన నాగేష్ వ్యక్తిత్వం ప్రశంసనీయం. అటు దక్షిణ మధ్య రైల్వే ఆర్పిఎఫ్ విభాగంలో విధులను నిర్వర్తిస్తూనే, ఇటు ప్రజా సేవలో కులమతాలకు అతీతంగా అందరి మన్ననలు పొందారు. సరైన సమయంలో స్పందిస్తూ, నిస్వార్థంగా పని చేసే గొప్ప నాయకుడిగా రేణిగుంట పుర ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. అదే విధంగా వార్డు సభ్యులు కూడా ఐకమత్యంతో మెలుగుతూ, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించి ఆదర్శంగా నిలిచారు.

# మైలారం గ్రామంలో తాళం వేసిన ఇళ్లపై దొంగల దాడి

**-బంగారం, నగదు అపహరణ**
**-ఘటనాస్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించిన పోలీసులు**





ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /రాయపర్తి)
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం, ఆర్అండ్ ఆర్ (శివరామపురం) గ్రామంలో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన ఎలసోజు యాదవ చారి ఇంట్లో చొరబడి సుమారు ఒక తులం బంగారం, రూ. 25,000 నగదును అపహరించారు. అదేవిధంగా మారపెల్లి రామిరెడ్డి ఇంట్లో కూడా దొంగతనం జరగగా, ఒక తులం బంగారం, రెండు వెండి ఉంగరాలు, రూ. 25,000 నగదు దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై ముత్యం రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో వరుస చోరీలు చోటుచేసుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**- బిజెపి రాష్ట్ర నాయకులు చల్లా నారయణ రెడ్డి**



మల్హర్, ఏప్రిల్ 06 ప్రజాకలం ప్రతినిధి...
మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన గంగుల రాదక్క ఇటీవల పాముకాటుతో మృతి చెందగ ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగ సోమవారం బాదిత కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా నారయణ రెడ్డి పరమార్శించి ప్రగడ సంతాపాన్ని తెలియజేసి రూ 10 వేలా రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అందజేసి అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి మంథని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్, నాయకులు రాళ్లబండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**- ఇందిరమ్మ ఇళ్లపై మిషన్ మోడ్‌లో పని చేయాలి**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.**




ఖమ్మం, ఏప్రిల్ 06( ప్రజా కలం న్యూస్ )
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, జిల్లాలో మొత్తం 16 వేల 495 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఫీల్డ్ విజిట్స్‌లో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లపై సరైన దృష్టి లేదని, పనుల పురోగతి తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. ప్రజావాణిలో గృహాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు రావడం మండలాల్లో పనితీరును సూచిస్తోందని అన్నారు. ఇసుక సమస్య కూడా ప్రస్తుతం పరిష్కారమైందని, ఇక పనుల పురోగతి గణనీయంగా పెరగాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 9 వేల 217 ఇళ్లు స్లాబ్ దశలో ఉండగా, సుమారు 2 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా కనీసం 8 వేలు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లను పూర్తిచేసి, మొత్తం 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం తక్షణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని సాధించేందుకు వారాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ఏప్రిల్ 10, 17, 24, 30 తేదీలను సమీక్ష రోజులుగా నిర్ణయించి వారం, వారం జరిగిన పురోగతిని సమీక్షిస్తామని, బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు.

గుడిసెల రహిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, జిల్లాలో గుడిసెలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా గుడిసెల గుర్తింపు సర్వేను థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేస్తామని, తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు గుడిసెలపై సరైన సమాచారం వెంటనే సేకరించాలని ఆదేశించారు.

గుడిసెలలో నివసిస్తున్న వారిని, టార్పాలిన్ కవర్ల క్రింద నివసించే వారిని, హోమ్ లెస్ వారిని గుర్తించాలని సూచించారు. ఈ సర్వే ఖచ్చితంగా నిర్వహించి 2 రోజుల్లోపు తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడిసెల గుర్తింపు అనంతరం, మొదటి దశలో ఇళ్లు నిర్మించని లబ్ధిదారుల వద్ద మిగిలిన ఇళ్లను గుడిసెలలో నివసించే వారికి కేటాయించా లని సూచించారు.

జిల్లాలో సుమారు 1,943 గృహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అందులో 252 గృహాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద లబ్ధిదారులు ప్రారంభించ లేకపోయారని, మొదటి దశలో గృహాలు మంజూరై కూడా ఆర్థిక సమస్యల వల్ల పనులు ప్రారంభించ లేకపోయిన 252 గుడిసెల లబ్ధిదారుల ఇళ్లను ఒక వారం లోపు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇందు కోసం రుణాలను మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పిడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ విధానాలతో ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించాలి

**- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

నంద్యాల : జిల్లాలో ఉద్యాన పంటలను విస్తృతంగా పెంపొందించడం ద్వారా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)ను పెంచే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న బి9 గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టి ఓ టి)–కన్వర్జెన్స్ విభాగాల సమన్వయ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావంతో ఇప్పటికే జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రాబోయే మే, జూన్ నెలల్లో మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో భూమి సారాన్ని కాపాడుకోవడం, లాభదాయకమైన పంటల ఎంపిక వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించడం అవసరమన్నారు. పీఎండీఎస్ విధానం ద్వారా భూమిని ఏడాది పొడవునా పంటలతో కప్పి ఉంచవచ్చని, ఇది ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. రైతులు ఈ విధానాన్ని విస్తృతంగా అనుసరించి, అందుబాటులో ఉన్న పీఎండీఎస్ కిట్లను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం – అదనపు ఆదాయానికి మార్గంపొలాల గట్లను వెడల్పుగా తయారు చేసి వాటిపై కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతుల ఖర్చులు తగ్గడంతో పాటు, పంటల నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. భూసార పరీక్షలు, ఎరువుల వినియోగంపై దృష్టిజిల్లాలో నైట్రోజన్ లోపం ఉండగా, ఫాస్ఫరస్ అధికంగా ఉండటం, జింక్, సల్ఫర్ తక్కువగా ఉండటం గమనార్హమని తెలిపారు. అందువల్ల రైతులు భూసార పరీక్షలు చేయించుకొని అవసరమైన పోషకాలను గుర్తించి, యూరియా, డీఏపీపై ఆధారపడకుండా కాంప్లెక్స్ ఎరువులను వినియోగించాలని సూచించారు.

# గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

మద్దికేర: గ్రామ సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2న ముగియడంతో జిల్లా కలెక్టర్ ఏప్రిల్ 3 నుండి గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మద్దికేర ఎంపీడీవో సి.వి కొండయ్య తెలియజేశారు. గ్రామ పంచాయతీలో జిల్లా అధికారులు నియమించిన స్పెషల్ ఆఫీసర్ల ద్వారా పరిపాలన కొనసాగుతుందని ఎంపీడీవో కొండయ్య తెలియజేశారు. మద్దికేర గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా సి.వి కొండయ్య,ఎం.అగ్రహారం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా తహసిల్దార్ గుండాల నాయక్,పెరవలి, యడవలి గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్ గా డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి,బురుజుల గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, బసినేపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా మండల విద్యాధికారి రంగస్వామి,హంప గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా మండల వ్యవసాయ అధికారి రవి,బొమ్మనపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా పశు వైద్యాధికారి లక్ష్మణ్ లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని ఎంపీడీవో కొండయ్య తెలియజేశారు. శుక్రవారం నుండి స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పరిపాలన ప్రారంభమవుతుందని ఎంపీడీవో కొండయ్య తెలియజేశారు.

# ప్రజాపాలన గ్రామసభ కీలకం

వనపర్తి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలనలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభలు పానగల్ మండల పరిధిలోని బుసిరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభను ఉద్దేశిస్తూ పానగల్ ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వానికి ప్రభుత్వ సంక్షేమానికి సంక్షేమం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు అనుక్షణం నిరంతరం మండలంలో ప్రజలను చైతన్యం చేస్తున్నామని ఎక్కడ కూడా శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసులు మీకోసం మేము ఉన్నాం ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు జరిగిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గ్రామసభలతోపాటు ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. రాజకీయ నాయకులు యువత మహిళలు అందరు కూడా పోలీసులకు గ్రామాలలో పట్టణాలలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి మన బాధ్యతగా ప్రతి ఒక్కరు పని చేయాలని రాజకీయాలకు వ్యతిరేకంగా పని చేయకుండా ఆరోపణలు చేయకుండా శాంతియుతంగా నిర్భయంగా పనిచేయాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుసిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన ప్రసంగం ప్రజలు ఆకర్షితులయ్యారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండలంలోని అందరు అధికారులు బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లావ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

నంద్యాల: నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు... అనుమానాస్పద వాహనాలనుతనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. **రహదారి భద్రత నిబంధనలు... ఉల్లంఘనలపై చర్యలు...**రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించేం దుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# శాశ్వత రాజధానిగా అమరావతి

తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన శుభ సందర్భంగా, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్, తిరుపతి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమరావతి రాజధాని ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.

# ఎట్టకేలకు తీరిన సిక్కోలు వాసుల కల

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల కోరిక నెరవేరింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌లోని ఏడు రైల్వే స్టేషన్‌లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్‌కు మార్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస–ఇచ్ఛాపురం సెక్షన్ తాజాగా విశాఖ డివిజన్ పరిధిలోకి మార్చేశారు. ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోగా.. దక్షిణ కోస్తా, తూర్పు కోస్తా జోన్ జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు అందాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన చేశారు.. ఏడు రైల్వే స్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. 2019లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటి నుంచి తాను ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లానని.. ఎట్టకేలకు ఏడు రైల్వేస్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది శ్రీకాకుళం ప్రజల చిరకాల కోరికని.. మొత్తానికి నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు మార్చిన ఆ 7 రైల్వే స్టేషన్‌లు ఇలా ఉన్నాయి. పలాస, సుమ్మా దేవి, మందస రోడ్, బారువ, సోంపేట, జాడుపూడి, ఇచ్ఛాపురం స్టేషన్లను.. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి రావడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు శ్రీకాకుళం ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణంకు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశంపై ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రులతో సమస్యను చర్చిస్తూ.. చివరికి పరిష్కారం సాధించుకున్నామన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా మరింత సస్యశ్యామలం అవుతుందని విశ్వసిస్తున్నానని.. ఈ విజయంలో తోడ్పాటు అందించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటానికి సరైన కార్యాచరణతో పరిష్కారం దిశగా నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శ్రీకాకుళం రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

అద్దె కార్యాలయం రెడీ

విశాఖ రైల్వే జోన్ పరిధిలో మార్పులు చేసింది. గత కొంతకాలంగా వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా నిర్ణయం వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా పలాస–ఇచ్ఛాపురం మధ్య ఏడూ రైల్వే స్టేషన్లను విశాఖ రైల్వే జోన్ లో చేర్చింది. కొత్తగా ఏర్పడిన విశాఖ డివిజన్లో సైతం కలిపింది. ఈ నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య ఉన్న 7 రైల్వే స్టేషన్లు ఇకనుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి రానున్నాయి.. మొన్ననే విశాఖ రైల్వే జోన్ తో పాటు విశాఖ డివిజన్ ఏర్పాటు చేసింది రైల్వే శాఖ. ఈస్ట్ కోస్ట్ పరిధిలో ఉన్న చాలా స్టేషనులను విశాఖ జోన్ లో చేర్చింది. కానీ పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేసింది. మరోవైపు విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే శాశ్వత భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మరోవైపు ఓ ప్రైవేటు భవనంలో కార్యాలయానికి సంబంధించి కార్యకలాపాలు మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది రైల్వే శాఖ. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణకోస్తా రైల్వే జోన్‌నునాలుగు డివిజన్లతో ఏర్పాటుచేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లుగా విభజించారు. ఎప్పటినుంచో ఉన్న వాల్తేరు డివిజన్ ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖ డివిజన్ గా చేశారు. మరో భాగాన్ని ఒడిస్సాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు.

# మంత్రాలయానికి మంచి రోజులు

కర్నూలు : కర్నూలు జిల్లా మంత్రాలయానికి బైపాస్ రోడ్డుకు సంబంధించి తొలి అడుగు పడింది. కొత్త బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.59 కోట్లతో మంత్రాలయానికి బైపాస్‌ను రెండు లైన్లుగా నిర్మిస్తున్నారు. ఈ బైపాస్ అందుబాటులోకి వస్తే మంత్రాలయానికి ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే. నిత్యం మంత్రాలయానికి భక్తులు తరలివస్తుంటారు.. ఈ క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం బైపాస్ రోడ్డు కోసం నిధులు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలు, స్టేట్ హైవేలతో పాటుగా అవసరమైన చోట్ల రోడ్లను విస్తరిస్తున్నారు. అలాగే కొన్ని నగరాలకు, పట్టణాలకు బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. రాయలసీమలో కూడా రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇటీవల మంత్రాలయం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మంత్రాలయం బైపాస్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. మంత్రాలయం బైపాస్‌కు శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు స్థానిక నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. రూ.59 కోట్లతో నిర్మించే ఈ రెండు లైన్ల బైపాస్ నిర్మాణం పూర్తయితే మంత్రాలయానికి ట్రాఫిక్ చిక్కులు తొలగిపోతాయంటున్నారు. కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, సినీ, రాజకీయ, వ్యాపారంగాల నుంచి ప్రముఖులు వస్తుంటారు. వీరితో పాటుగా నిత్యం భక్తులు మంత్రాలయం వస్తుండటంతో వాహనాల రద్దీ కూడా పెరిగింది. మంత్రాలయం వచ్చే భక్తులకు తోడు స్థానికుల వాహనాలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 167వ నంబర్ జాతీయ రహదారి మంత్రాలయం మధ్య నుంచి వెళుతుండంతో ట్రాఫిక్ రద్దీ కనిపిస్తోంది.. భక్తులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు. శ్రీమఠం పీఠాధిపతి, ప్రజా ప్రతినిధులు మంత్రాలయానికి బైపాస్ రోడ్డు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. బైపాస్ రోడ్డు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యల నుంచి రిలీఫ్ దక్కుతుందని వివరించారు. ఈ మేరకు కల్లుదేవకుంట– చెట్నేపల్లి మధ్య 4 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. బైపాస్ నిర్మించేందుకు మొత్తం రూ.59 కోట్లతో నిధులు కూడా విడుదల కాగా.. బైపాస్ కోసం భూమిని సేకరించి భూమిపూజ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి. మంత్రాలయం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.

# ఎవరి ట్రాప్ లో ఎవరు?



విజయవాడ : అమరావతి రాజధాని ఎపిసోడ్ లో అధికార టీడీపీ విపక్ష వైసీపీ ఇద్దరూ ఢీ కొడుతున్నారు. ఎవరి ఆలోచనలు వారివిగా ఉన్నాయి. అమరావతి అసాధ్యం అని వైసీపీ అంటూంటే భవిష్యత్తు రాజధాని అని టీడీపీ అంటోంది. ఈ నేపధ్యంలో జగన్ మావిగాన్ పేరుతో ప్లాన్ బీని ప్రకటించారు. ఇక కూటమి అయితే అమరావతి చట్టబద్ధత మీద సంబరాలు చేసుకుంటోంది. వైసీపీని అమరావతి ద్రోహిగా టీడీపీ విమర్శిస్తూంటే వైసీపీ ఏపీకి అమరావతి రాజధాని ఒక అంతులేని కథ యాభై ఏళ్ళు అయినా పూర్తి కాదంటోంది. ఇలా అమరావతి మీద హీటెడ్ డిస్కషన్ తో ఎవరి ట్రాప్ లో ఎవరు పడుతున్నారు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. గడచిన మూడు రోజులుగా వైసీపీ మీద ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు దాని కంటే ముందు మార్చి 28న అమరావతికి చట్టబద్ధత కోసం ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కూడా వైసీపీ తీరు మీదనే కూటమి ఎమ్మెల్యేలు మంత్రులు విరుచుకుపడ్డారు. ఈ సమావేశానికి వైసీపీ గైర్ హాజరు అయింది. నిజానికి వైసీపీ వస్తుందని ఒక దశలో అంతా అనుకున్నారు. కానీ అది జరగలేదు. అలా వైసీపీ వ్యూహాత్మకంగా సాగించిన అమరావతి రాజధాని ఎపిసోడ్ లో తనదైన ఎత్తుగడలు పార్లమెంట్ సాక్షిగా పదును తేరాయి. దాంతో టీడీపీకి ఇది ఇబ్బందికరంగా మారిందా అన్న చర్చ వస్తోంది. ఏపీలో రెండు పార్టీలు దశాబ్దాల రాజకీయ వైరం అన్నది అయిదు కోట్ల మంది ప్రజలకు తెలిసిందే. కానీ దేశమంతా చూసే పార్లమెంట్ లో వైసీపీ వ్యవహరించిన తీరు అయితే టీడీపీని ఇబ్బంది పెట్టిందనే అంటున్నారు. మొత్తం యాభై పార్టీలు కలసి అమరావతి రాజధానికి మద్దతుగా నిలిస్తే వైసీపీ మాత్రం వ్యతిరేకించి వాకౌట్ చేసింది. పైగా ఏపీకి చెందిన ఒక పార్టీ అమరావతి రాజధాని విషయంలో తాము ససేమిరా మద్దతు ఇవ్వమని అక్కడ రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఎలుగెత్తి చాటింది. అయితే బిల్లు పాస్ అయింది కానీ ఈ విషయం అయితే చర్చకు జాతీయ స్థాయిలోనూ వచ్చింది. ఇదే ఇపుడు టీడీపీని మరింతగా ఇరిటేట్ చేస్తోందా అన్నదే చర్చ. బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ మీద నిప్పులు చెరిగారు. ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పార్లమెంటు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలూ, ఎంపీలు అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లుపై మద్దతు పలికితే ఒక్క వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని ఆయన వ్యాఖ్యానించారు. కొందరికి రాష్ట్రం గురించి తెలియదని రాష్ట్రంతో అవసరం కూడా ఉండకపోవచ్చు కానీ అలాంటి పార్టీలు కూడా రాజధాని చట్టబద్ధత కల్పించే బిల్లుకు సహకరించాయి, అనుకూలంగా ఓటేశాయని బాబు గుర్తు చేశారు. ఏపీలో ఓట్లు పొంది ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహరించారని బాబు మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించారని అన్నారు. దేశంలోని పార్టీలన్నీ ఓవైపు ఉంటే వైసీపీ మాత్రం మరో వైపు నిలిచిందని బాబు విమర్శించారు. వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రం నాశనమైనా పర్వాలేదనే రీతిలో వైసీపీ ఆలోచిస్తోందని బాబు ఫైర్ అయ్యారు.

కుట్రలు..కుతంత్రాలు : అమరావతి రాజధాని విషయంలో వైసీపీ చాలా డ్రామాలు ఆడిందని బాబు విమర్శించారు. అమరావతి మీద వైసీపీ వారు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. తుగ్లక్ లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీసారీ మారుస్తామంటే ఎలా అని బాబు ప్రశ్నించరు. దీనికి అర్థం ఉంటుందా అని నిలదీశారు. శాశ్వత రాజధాని అని పార్లమెంటు చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని మాట్లాడతారా అని జగన్ మీద గుస్సా అయ్యారు. ఇదేం రాజకీయమని అంటూనే ఇలాంటి నాయకులు ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం అని బాబు అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేసి మాట్లాడతారా అని ఆయన ప్రశ్నించారు. ఏకంగా ప్రజలకు, ప్రజాధనానికి నష్టం జరిగేలా వ్యవహరిస్తారా అని బాబు గద్దించారు. ప్రజలకు సంక్షేమం, జీవన ప్రమాణాలను కల్పించటంపైనే ఎవరైనా మాట్లాడుకోవాలి కానీ ఇలాంటి వారి పట్ల మాట్లాడటం కూడా అనవసరమని బాబు చివరికి అభిప్రాయపడ్డారు.

సవాల్ గా తీసుకోవాల్సిందే : అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వ్యతిరేకించింది అన్నది టీడీపీ అభిప్రాయంగా ఉంది. అయితే వైసీపీ తన స్టాండ్ చెప్పేసింది, ఆ మీదట ప్రజలు ఆ పార్టీ విషయంలో నిర్ణయించుకుంటారు. వైసీపీ అమరావతి నిర్మాణం అసాధ్యం అని అంటోంది. దానిని సవాల్ గా తీసుకుని టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేయాలి, వైసీపీని విమర్శిస్తూ కూర్చుంటే వారి వ్యూహంలోనే చిక్కుకున్నట్లు అవుతుందని అంటున్నారు.

# డేంజర్ లో డ్యామ్

కర్నూలు : శ్రీశైలం డ్యామ్‌ను సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (సీడీఎస్ఏ) టీమ్ పరిశీలించింది. శ్రీశైలం జలాశయం వ్యూ పాయింట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీశైలం డ్యామ్ గ్యాలరీ, క్రస్ట్ గేట్లను, ప్లంజిపూల్ పరిశీలించారు. ప్లంజ్‌పూల్‌తో ఆనకట్టకు నష్టం లేదని సీడీఎస్ఏ ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. ఎలాంటి అత్యవసరమైన చర్యలు అవసరం లేదని నిపుణుల టీమ్ తమకు తెలిపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. శ్రీశైలం జలాశయానికి ప్లంజ్‌పూల్‌తో ఎలాంటి నష్టం లేదని సీడీఎస్ఏ (సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా రెండు వైపులా గోడలు నిర్మించాలని సూచించారు. చిన్నచిన్న మరమ్మతులు చేసుకుంటూ ప్లంజ్‌పూల్ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డీకే శర్మ నేతృత్వంలోని సీడీఎస్ఏ టీమ్ శ్రీశైలం జలాశయాన్ని, గ్యాలరీ, క్రస్ట్‌గేట్లను పరిశీలించింది.. మార్పు, చేర్పులతో పాటుగా మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఏపీ ప్రభుత్వానికి ప్రస్తుతం జలాశయం దగ్గర జరుగుతున్న పనులపై నివేదిక అందజేస్తామన్నారు. శ్రీశైలం డ్యామ్ దగ్గర ఏడేళ్ల కాలంలో ప్లంజ్‌పూల్‌లో లోతు పెరగలేదని జల వనరులశాఖ చీఫ్ ఇంజినీరు కబీర్ బాషా తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన టీమ్ జలాశయం దగ్గర ప్రస్తుతానికి ఎలాంటి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డ్యామ్ దగ్గర అప్రోచ్ రోడ్డు, షార్ట్ క్రీటింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.30 కోట్లు మంజూరు చేసిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాలకు కీలకం.. సాగు, తాగునీరు అందించడంతో పాటుగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. డ్యామ్ దగ్గర గేట్ల కింద అప్రాన్ దగ్గర ప్లంజ్‌పూల్ (భారీ గొయ్యి) ఏర్పడింది. గేట్లు ఎత్తి నీళ్లు విడుదల చేసిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు కిందపడటంతో ఇలా పెద్ద గొయ్యి ఏర్పడింది. అలా వెంటనే అధికారులు స్పందించి ఈ ప్లంజ్‌పూల్ విస్తరించకుండా డ్యాం పునాదులకు రక్షణగా ప్రొటెక్టివ్ స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేశారు. 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కొట్టుకుపోయాయి. ఆ తర్వాత చిన్న, చిన్న మరమ్మతులు మాత్రం చేయించారు. ఈ ప్లంజ్ పూల్ విషయంలో ఆందోళన వ్యక్తం కావడంతో ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అధ్యయనం చేసింది.. నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసింది.. వారంతా ప్రాజెక్టును పరిశీలించారు. తాజాగా సీడీఎస్ఈ టీమ్ ప్రాజెక్టును పరిశీలించి పలు కీలక సూచనలు చేసింది.

# అమరావతి అసలు చాలెంజ్ మొదలు

విజయవాడ : అమరావతి రాజధాని అంశంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకువచ్చాయి. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడంతో ఈ రాజధానికి చట్టబద్ధత లభించిందనే భావన బలపడింది. దీంతో ఇప్పటివరకు ఉన్న అనుమానాలు, సందేహాలు చాలా వరకు తొలగిపోయాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు అమరావతిని ఇక ఎవ్వరూ మార్చలేరనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ నిర్ణయాన్ని మార్చడం సులభం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటి నుంచి అసలు సవాలు అభివృద్ధి దిశగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం మీద భారీ బాధ్యత ఉంది. అమరావతి కోసం ఇప్పటికే వేలాది ఎకరాలు సేకరించబడ్డాయి. ఇప్పుడు ఆ భూముల్లో ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు చేపట్టాలి. ప్రభుత్వ పరంగా సచివాలయం , అసెంబ్లీ, హైకోర్టు భవనాలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు నివాస సముదాయాలు నిర్మించాల్సి ఉంది. ఇవి ప్రారంభమైతే పరిపాలన క్రమంగా అమరావతికి మారే అవకాశం ఉంటుంది. అయితే అభివృద్ధి పూర్తిగా ప్రభుత్వంతోనే సాధ్యం కాదు. ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషించాలి. వారికి కేటాయించిన భూముల్లో వేగంగా నిర్మాణాలు జరిగితేనే నగరానికి నిజమైన రూపం వస్తుంది. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఈ విధంగా జనసంచారం పెరిగితే అమరావతి ఒక జీవంతో నిండిన నగరంగా మారుతుంది. ఒక నగరం ఎదగాలంటే ఫ్లోటింగ్ పాపులేషన్ ( చాలా ముఖ్యం. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, విద్యా సౌకర్యాలు ఉన్నచోటే ప్రజలు చేరతారు. అందుకే పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు వంటి సంస్థలను ఆకర్షించడం అవసరం. ఇది ఒక్కరోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక ప్రణాళికతో క్రమంగా ముందుకు వెళ్లాలి. పాలకుల చిత్తశుద్ధి, పట్టుదల ఈ విషయంలో చాలా కీలకం. రైతులకు ఇచ్చే రీటర్న్ ప్లాట్లు కూడా అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వారు తమ భూముల్లో నిర్మాణాలు ప్రారంభిస్తే ప్రాంతంలో చురుకుదనం పెరుగుతుంది. అలాగే అధికారులు, ఉద్యోగులు అక్కడే నివసించేలా ప్రోత్సహిస్తే నగరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రభుత్వం సరైన ప్రోత్సాహాలు, సౌకర్యాలు అందిస్తే ఈ ప్రక్రియ వేగవంతమవుతుంది. రాజకీయంగా చూస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ అభిప్రాయాన్ని ఇప్పటికే వెల్లడించింది. అమరావతికి వ్యతిరేకం కాదని చెబుతూ, అభివృద్ధి ఖర్చులపై సందేహాలు వ్యక్తం చేసింది. అయితే ఈ అంశంపై ప్రజలు ఇప్పటికే 2024 ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. భవిష్యత్తులో వారి అభిప్రాయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. ఇప్పుడు అందరి దృష్టి కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపైనే ఉంది. అమరావతిని విజయవంతంగా అభివృద్ధి చేస్తే చంద్రబాబు నాయుడు చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉంది. ఈ అవకాశం ప్రతి నాయకుడికి రాదు. అందుకే ఈ బాధ్యతను ఎలా నిర్వర్తిస్తారన్నది కీలకం. మొత్తంగా చూస్తే అమరావతి భవిష్యత్తు ఇప్పుడు కార్యాచరణపై ఆధారపడి ఉంది. సరైన దిశలో అడుగులు వేస్తే ఇది దేశంలోనే ఒక మోడల్ క్యాపిటల్‌గా నిలవొచ్చు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఈ అభివృద్ధిని ఆసక్తిగా గమనిస్తున్నాడనే విషయం గుర్తుంచుకోవాలి.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్

విజయవాడ : ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరుస తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించినట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది. వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు. పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందూత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది.

అమరావతి విషయంలో ప్రజల నాడిని పట్టుకోలేకపోవడం, మతపరమైన అంశాల్లో అనవసర జోక్యం చేసుకోవడం వల్ల పార్టీ పునాదులు కదులుతున్నాయి. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది.

## మూడు కోట్ల 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్ చేరు ఏప్రిల్ 06 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీ నుండి ఐలాపూర్ తాండ వరకు, లాలా బాయి కాలనీ నుండి బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా వరకు మూడు కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు మరియు బిటి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నూతన రహదారుల నిర్మాణం ద్వారా ఆయా కాలనీల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు నిర్దేశించిన గడువులోగా రహదారుల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈఈ సురేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గజ్వేల్ బంద్ విజయవంతం

## సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
## ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ :06 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడికి నిరసనగా బిఆర్ఎస్ చేపట్టిన బంద్ విజయవంతమైశీది. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. మాజీ సీఎం కెసిఆర్ పై అభిమానంతో వాణిజ్య, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసి ఉంచి సంఘీభావం ప్రకటించినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు పవిత్రమైన కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై దాడి చేయడాన్ని ప్రజలు జీర్ణించుకోవడంలేదని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతోనే కాంగ్రెస్ శ్రేణులు తెగబడుతుండగా,తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.కెసిఆర్ ను విమర్శిస్తే తెలంగాణ ప్రజలను విమర్శించినట్లేనని పేర్కొంటూ ప్రాణాలకు తెగించి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గజ్వేల్ తో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దినందున ప్రతి ఒక్కరూ విధేయులై ఉండాలని ఆకాంక్షించారు.కాగా బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ ఛైర్మన్ పద్మాబాయి నర్సింగరావు,మాజీ వైస్ చైర్మన్ జాకీయోద్దీన్,మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి,పలువురు కౌన్సిలర్లు, నేతలు తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా జిపిపి డిపో ఎదుట బిఆర్ఎస్ శ్రేణులు బస్సుల రాకపోకలను అడ్డుకోగా,పోలీసులు అక్కడికి చేరుకొని వారిని పంపించి వేశారు.అనంతరం ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి,గజ్వేల్ ఇందిరా పార్క్, అంబేద్కర్ చౌరస్తా ల వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న బీజేపీ పార్టీ



## మహేశ్వరం బీజేపీ పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
## మహేశ్వరం మండల అధ్యక్షుడు తెలుగమల యాదీష్

మహేశ్వరం, ఏప్రిల్ 06,(ప్రజా కలం)

ప్రజల విశ్వాసాన్ని బీజేపీ పార్టీ గెలుచుకుందని మహేశ్వరం మండల అధ్యక్షుడు తెలుగమల యాదీష్ అన్నారు.భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతు సాధికారత, మహిళా అభ్యున్నతి వంటి అనేక రంగాల్లో విశిష్టమైన ఘనతలను సాధిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న పార్టీగా నిలిచిన సందర్భంగా, పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం మండలంలో మండల అధ్యక్షులు తెలుగమల యాదీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలలో 49 బూత్‌లలో గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, ఐల యాదయ్య గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, రాష్ట్ర నాయకులు కుండే వెంకటేష్, మాసారం చంద్రయ్య గౌడ్, బసవ రఘు గౌడ్, భరత్, గణపురం మహేందర్, కాసాని వెంకటేష్, కాసుల అనంతయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు అమీర్పేట్ యాదగిరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రఘువీర్, గిరిజన మోర్చా నాయకులు కృష్ణ నాయక్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, బూత్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# కబ్జా కోరల్లో కంటోన్మెంట్ భూములు,

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఇటుక గోపి మాదిగ ఫిర్యాదు

సికింద్రాబాద్, ఏప్రిల్ 6: ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువవుతోందని ఇటుక గోపి మాదిగఆవేదన వ్యక్తం చేశారు.కోట్ల రూపాయల విలువైన రాష్ట్ర ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలు అవుతున్నాయని సామాజిక కార్యకర్త ఇటుక గోపి మాదిగ పోరాటబాట పట్టారు. భూ ఆక్రమణల పై ఆయన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి వినతిపత్రం అందజేశారు.కంటోన్మెంట్ ఏరియాలో ఎంతో విలువైన ప్రభుత్వ భూములు క్రమంగా కబ్జాదారుల పరమవుతున్నాయన్నారు.రాజకీయ అండదండలు, అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు సర్కారు భూములను చెరబడుతున్నారని ఇటుక గోపి ఆరోపించారు. ఈ భూముల విలువ వందల కోట్లలో ఉన్నప్పటికీ, వీటిని కాపాడటంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని ఆయన తెలిపారు.

కబ్జాలు జరుగుతున్నాయని ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినా, అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందని మల్లన్న దృష్టికి తీసువెళ్లారు. స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు కబ్జాదారులకు సహకరిస్తున్నారనే అనుమానాలు తెరమీదికి వస్తున్నాయని స్పష్టం చేశారు.కబ్జాదారుల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు చేతులు ముడుచుకు కూర్చున్నారని ఇటుక గోపి ఆవేదన వివరించారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన అనంతరం ఇటుక గోపి మాదిగ మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌లో ఒక్క గజం ప్రభుత్వ భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా పోరాడుతానని స్పష్టం చేశారు.ఇది కేవలం ఆరంభం మాత్రమే, అసలైన యుద్ధం ఇంకా మిగిలే ఉంది అని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ




ఆస్తులను కాపాడే వరకు తన పోరాటం ఆగదని ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# రాంసాగర్ సీతారాముల కళ్యాణానికి భద్రాచల ముత్యాల తలంబ్రాలు.

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 06:

సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని రాంసాగర్ గ్రామంలో సీతారాముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం 15 రోజుల తర్వాత అదే ముత్యాల తలంబ్రాలతో రాంసాగర్‌లో కళ్యాణం నిర్వహించడం ఈ గ్రామ ప్రత్యేక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా సోమవారం రామాలయంలో నిర్వహించిన సమావేశంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ పూర్వీకులు భద్రాచలంలో జరిగే కళ్యాణాన్ని దర్శించి, అక్కడి ముత్యాల తలంబ్రాలను పాదయాత్రగా తీసుకువచ్చి 15 రోజుల తర్వాత రాంసాగర్‌లో సీతారాముల కళ్యాణం నిర్వహించేవారని తెలిపారు. ఆ ఆనాటి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈసారి తొలిసారిగా భద్రాచల ముత్యాల తలంబ్రాలతో పాటు గోటి తలంబ్రాలు కూడా అందజేస్తున్నట్లు వెల్లడించారు. భద్రాచల రామయ్య కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత రాంసాగర్ గ్రామానిదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎనిశెట్ల వెంకటేశం, ఏఎంసీ డైరెక్టర్ నాయిని ఆదిరెడ్డి, బిక్కుమల్లె నగేష్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ ఆరు డివిజన్ లలో కాషాయ జెండా ఎగరేస్తాం-చింతల మాణిక్య రెడ్డి

ఆల్వాల్: ఏప్రిల్ 6: ప్రజా కలం ప్రతినిధి

అల్వాల్ ఇందిరా గాంధీ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అల్వాల్ సర్కిల్ బీజేపీ నాయకులు కార్యకర్తల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



జెండా ఎగురవేసి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 46 సంవత్సరాలు అవుతుందని ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ లో అన్ని డివిజన్ లలో జెండా ఎగురవేశామని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో అల్వాల్ సర్కిల్ లోని ఆరు డివిజన్ లలో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్య రెడ్డి, పరాంకుశం మాధవ్,శ్రీనివాస్ వర్మ, స్థానిక నాయకులు మల్లికార్జున్ గౌడ్,కార్తీక్ గౌడ్,లక్ష్మణ్, అనిల్, రాంసింగ్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం

## మెదక్ పట్టణంలో భారీ ర్యాలీ
## హిందూ దేవాలయాలను అపవిత్రం చేస్తే ఊరుకునేది లేదు
## బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం, బీజేవైఎం అధ్యక్షులు సతీష్



మెదక్ ఏప్రిల్ 06(ప్రజాకలం ప్రతినిధి ) పవిత్రమైన హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మెదక్ బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ పట్టణంలో బంద్ విజయవంతం జరిగింది. మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం, మంబోజి పల్లి హనుమాన్ దేవాలయం పరిశుభ్రం, ఆవుసులపల్లి ఆలయాల పై జరిగిన దాడులకు నిరసనగా మెదక్ లో బంద్ కు పిలుపునిచ్చారు. పట్టణ బంద్ కు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు, పెట్రోల్ బంక్లు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా యువత, హనుమాన్ మాల దారులు భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. మెదక్ పట్టణంలో పలు వీధుల్లో తిరుగుతూ వెళ్ళిన ర్యాలీ మంబోజి పల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం, బీ జే వై ఎం అధ్యక్షుడు సతీష్ లు మాట్లాడుతూ ఇటీవల హిందూ దేవాలయం పై దాడులు పెరగడం పై ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా దాడులు వేస్తున్నారని, ఇలాంటివి ఆపకుంటే మున్ముందు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. ఆలయాలను అపవిత్రం చేసి దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మళ్ళీ జిల్లాలో దేవాలయాల పై దాడులు సాగితే ఊరుకోమని వారు హెచ్చరించారు. ఈ వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరమన్నారు.



## ప్రతాపరెడ్డీ నీవొక రాజకీయ అజ్ఞానివి

# గతం గుర్తుకు తెచ్చుకో...

## పదవులు, డబ్బు శాశ్వతం కాదు
## హరీష్ రావు బండారం బయటపెడతా అంటివి ఏమైంది?
## పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి ఆగ్రహం



గజ్వేల్ :06 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రతాప్ రెడ్డి నీవొక రాజకీయ అజ్ఞానివి అంటూ పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికారం కోసం ఎన్ని పార్టీలు మారతావు? హరీష్ రావు బండారం బయటపెడతా అంటివి మరి ఏమైంది.? అంటూ నిలదీశారు.

ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, టిడిపిలో కొనసాగగా ఆ పార్టీని కనుమరుగు చేసి కాంగ్రెస్ లో చేరినట్లు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోగా, అధికార కాంక్షతో కెసిఆర్ పంచన చేరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నట్లు విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ ను ఓడించమని హరీష్ రావు చెప్పినట్లు ప్రకటించి కోట మైసమ్మ వద్ద ప్రమాణానికి సిద్ధం కాగా,ప్రస్తుతం ఆయనతోనే జట్టు కట్టి ప్రజలను మోసగిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే టికెట్ హామీతో ఆ పార్టీలో కొనసాగుతుండగా,టికెట్ ఇవ్వకుంటే? ఏ పార్టీలో చేరతావని ప్రశ్నించారు.నీ జీవితమంతా మోసాల మయం కాగా, దశాబ్దాల క్రితం నీ బ్రతుకు,జీవితాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేస్తే ఆర్థికంగా నష్టపోవడం సహజం కాగా,మరి పోటీ చేసిన ప్రతిసారి రూ కోట్లు కూడబెడుతున్న కిటికేదో చెప్పాలని కోరారు.డిసిసి అధ్యక్షులు తూశీకుంట అంక్షా రెడ్డి శాంతియుత పద్ధతుల్లో కెసిఆర్ క్యాంపు ఆఫీసులో సీఎం ఫోటో పెట్టగా, నువ్వు ఏ హోదాలో దానిని తొలగించావో? చెప్పాలని డిమాండ్ చేశారు.నీ వ్యవహారం చూస్తుంటే దివంగత ఎమ్మెల్యే సంజీవరావుతో చేసిన సాహిత్యమే కనిపిస్తోందని, త్వరలోనే కెసిఆర్,హరీష్ రావును నట్టేట ముంచడం ఖాయమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే పరిపక్వత నేతగా ఆంక్షా రెడ్డి ఎదుగుతున్న తీరును బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక పోతుశీడగా, ప్రతాప్ రెడ్డి మాట్లాడే భాష,పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తూ నీ కలలు కళ్ళలు కాక తప్పవని చెప్పారు. ప్రజల సొమ్ముతో కేసీఆర్ జల్సాలు చేస్తుండగా,ఆయన క్యాంపు ఆఫీసుకు వస్తే నీకు నొప్పి ఏమిటని ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారం కోసం ముంపు బాధితులు, ప్రజలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా సదుపాయాలు పొందుతున్న కేసీఆర్ బయటకి రావాలని కోరుతుండగా,బందుల పేరుతో ప్రతాప్ రెడ్డి ఉడత ఊపులకు భయపడేది లేదని వివరించారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిధులు, మూడు తీర్మాణాలు -నర్మదా మల్లికార్జున్

కంటోన్మెంట్: ఏప్రిల్ 6: ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ బోర్డులో అభివృద్ధికి మార్గాలు సరళంగా అవుతున్నాయని నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ వెల్లడించారు.అందుకోసం బోర్డు సమావేశంలో మూడు తీర్మానాలకు ఆమోదం తెలిపిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం నుంచి బోర్డుకు రావల్సిన టీపీటీ ఛార్జ్ లు గంత 2014 నుంచి రావడం లేదని, తాజాగా బోర్డు ఖజానా లోని వచ్చేలా తీర్మానం చేశినట్లు ఆమె వెల్లడించారు.ఇన్నాళు ఆ నిధులకోసం ప్రభుత్వంను అడుక్కునే పరిస్థితి నెలకొన్న దన్నారు. ఇక పై ఆ అవకాశం లేకుండా, నేరుగా బోర్డుకు వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మరో వైపు ఎవరైనా తమ ఆస్తుల కోసం బోర్డుకు వస్తే ఎటువంటి సహకారం ఉండదన్నారు. పన్ను బోర్డు కు చెల్లిస్తే నే అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. బోర్డు పరిదిలో ఆక్ట్రోల్ టాక్స్ కు ముగింపు పలకడంతో నిధుల లేమి ఏర్పడిందన్నారు. ఆ నిధులను సమకూర్చేలా కేంద్రం నుంచి మరో 20 కోట్ల నిధులు వచ్చేలా ఎంపీ ఈటల రాజేందర్ కసరత్తు చేశారని ఆ కృషి ఫలించిందన్నారు. కొద్దీ రోజుల్లోనే ఈ నిధులు బోర్డుకు వస్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ఇక బిల్డింగ్ బై లాస్ లో కొన్ని మార్పులు చేసినట్లు తెలిపిన ఆమె బోర్డు సమావేశంలో ఆమోదం తేలినట్లు స్పష్టం చేశారు.గతంలో వచ్చిన బై లాస్ లో కొన్ని మార్పులు చేర్పులు చేసినట్లు నర్మదా మల్లికార్జున్ స్పష్టంగా చేశారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్,బీజేపీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బోర్డు సూపరింటెండెంట్ గా వెంకట రమణ బాధ్యతలు

కంటోన్మెంట్: ఏప్రిల్ 6: ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు ఆఫీస్ సూపరింటెండెంట్ గా వెంకట రమణ అధికారికగా పదవీ బాధ్యలు చేపట్టారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకేలు అందించి శాలువాతో సత్కరించారు.వెంకటరమణ బాధ్యతలు చేపట్టడంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.రవి, ఎన్.ఆనంద్ కుమార్,శ్రీనివాస్, మారయ్య, పలువురు బోర్డు సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా కంపెనీ ప్రెసిడెంట్ గా నామినేషన్ వేసిన కందుకూరు డివిజన్ మామిడిపల్లి ఏ డి ఈ శంకర్



మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

ఈ నెల 18వ తేదీన జరిగే తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా కంపెనీ ప్రెసిడెంట్ గా కందుకూరు డివిజన్ మామిడిపల్లి ఏ డి ఈ శంకర్ నామినేషన్ వేశారు.

## తుక్కుగూడ లో బీజేపీ పార్టీ 47 వ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు

### బీజేపీ పార్టీ 47 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తుక్కుగూడ 66వ డివిజన్లో అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు

మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

తుక్కుగూడ లో బీజేపీ పార్టీ 47 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి లో భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి తుక్కుగూడ 66వ డివిజన్లో అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ జాపాల భావన సుధాకర్, రాజమోని రాజు,మాజీ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, బిజెపి ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కార్యదర్శిలు జిల్లా నాయకులు మాజీ కమిటీ మెంబర్స్ యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.



## శూన్యం నుండి శిఖరానికి బీజేపీ-ఏనుగుల తిరుపతి ఘనంగా బీజేపీ ఆవిర్భావ డిసనోత్స వేడుకలు



కంటోన్మెంట్: ఏప్రిల్ 6: ప్రజాకలం ప్రతినిధి

రెండు స్థానాలతో మొదలై, ఇవాళ దేశ గమనాన్నే మార్చే స్థాయికి ఎదిగిన అద్భుత ప్రయాణం బీజేపీ అని ఓల్డ్ బోయిని పల్లి బీజేపీ నేత ఏనుగుల తిరుపతి స్పష్టం చేశారు.బీజేపీ వ్యవస్థాపన దినోత్సవ వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి జెండాను ఎగరవేశారు. 46 ఏళ్ళ క్రితం, ఒక ఆశయంతో.. భారతీయ ఆత్మగౌరవ నినాదంతో పురుడుపోసుకున్న పార్టీ – భారతీయ జనతా పార్టీ అన్నారు.

నాడు పార్లమెంటులో కేవలం రెండు సీట్లని విమర్శలు వచ్చాయి, సవాళ్లు ఎదురయ్యాయి. కానీ, వెనకడుగు వేయని సిద్ధాంతం, మొక్కవోని కార్యకర్తల దీక్షతో నేడు దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో అధికార జెండాను ఎగురవేసిందన్నారు. ఇది కేవలం అధికారం కోసం చేసిన పయనం కాదు, కోట్లాది భారతీయుల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రయాణమన్నారు.దేశం అంటే మన సంస్కృతి, మన మూలాలు. విస్మరణకు గురైన మన వారసత్వాన్ని వెలికితీసి, ప్రతి భారతీయుడి గుండెల్లో ఆత్మగౌరవాన్ని నింపిన ఘనత బీజేపీదన్నారు. దేశ మూలాలను గౌరవిస్తూనే, ఆధునిక భారతాన్ని నిర్మించడమే లక్ష్యంగా బీజేపీ అడుగులు వేసిందని స్పష్టం చేశారు.

ఆర్థిక పరిపుష్టి – దిగుమతుల నుండి ఎగుమతుల వరకు:

ఒకప్పుడు ప్రతి చిన్న వస్తువు కోసం ప్రపంచ దేశాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి నేడు ప్రపంచానికి దిశానిర్దేశం చేసే ఎగుమతుల కేంద్రంగా భారత్ రూపాంతరం చెందిందని గుర్తు చేశారు. రక్షణ రంగం నుంచి టెక్నాలజీ వరకు స్వయం సమృద్ధి సాధించామన్నారు.ఈ ఫలితంగానే, నేడు భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందన్నారు.చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే అంత్యోదయ సిద్ధాంతమే ఈ పార్టీ ప్రాణమన్నారు.. పేదవాడి కళ్లలో ఆనందం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ.. సేవయే పరమావధిగా ముందుకు సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి,రవికుమార్ గౌడ్, రాజు గౌడ్,పప్పు పటేల్,వేణు గోపాల్ రెడ్డి, శంకర్, సంతోష్ గౌడ్, మనోజ్,రఘు, శేఖర్ రమేష్, అమర్ గౌడ్,సాయి గౌడ్,కార్తీక్,హర్జిత్ సింగ్, గిరీష్ మనీష్,శిరీష్,తేజ,లక్ష్మి శ్రీధర్ యాదవ్,శ్రీకాంత్, వెంకటేష్, మహేందర్, అనిల్, మధు, శ్రీను, వరుణ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

### ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేద
### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ ఏప్రిల్ 06 (ప్రజాకలం ప్రతినిధి) 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుంచి మెదక్ రాందాస్ చౌరస్తా వరకు వాకింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై పటిష్ట చర్యలు చేపట్టారు.ఈట్ రైట్ ఫైట్ డీసీజ్, హెల్త్, ఫుడ్ సేఫ్టీ, సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఎడ్యుకేషన్, ఫారెస్ట్, పోలీస్ స్పోర్ట్స్, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఇండస్ట్రీస్ జిల్లా పరిషత్,వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది, పాల్గొన్నారు. సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు, ప్లే కార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. రాందాస్ చౌరస్తాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ హెల్త్ వీక్ కార్యక్రమంపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' – 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుంచి వారం రోజులపాటు హెల్త్ వీక్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుని శరీరానికి చక్కటి వ్యాయామాన్ని అందించి ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. శరీరానికి. శక్తిని అందించాలంటే ప్రోటీన్స్ తప్పనిసరిగా ఉండాలని ఫైబర్, ప్రోటీన్స్ ఉండే ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవాలి కార్బోహైడ్రేట్స్ ను తగ్గించి తీసుకోవాలన్నారు.శరీరానికి ఆహారం ఎంత అవసరమో వ్యాయామం కూడా అంతే అవసరమని వారన్నారు. ఈ హెల్త్ కి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో పనిచేసే ఉత్తమ వర్కర్ లను గుర్తించి, సత్కరిస్తున్నామన్నారు..ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి, పోషకాహారంపై విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.ఏప్రిల్ 9న ఎయిడ్స్ నియంత్రణపై రెడ్ రన్ ద్వారా అవగాహన కల్పించాలని వారు సూచించారు. ముఖ్యంగా ట్రాన్స్జెండర్ వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే ఎయిడ్స్ నివారణపై కళాజాతలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా కేజీబీవీల్లో, యోగా కేంద్రాల్లో యోగా సాధన చేయించాలని, అలాగే ఆయుష్ పై ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 11న మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై వ్యాస రచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి, అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి .సి హెచ్ డాక్టర్ శివ దయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ఓ జో.జి, డీఈఓ విజయ, బి డబ్ల్యు.ఓ హేమ భార్గవి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మత్స్య శాఖ అధికారి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ కార్పొరేషన్ బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మీర్పేట్ కార్పొరేషన్ క్లస్టర్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి





మహేశ్వరం, ఏప్రిల్ 06,(ప్రజా కలం)

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ క్లస్టర్ 1 అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో కార్పొరేషన్ లో వివిధ బూత్ లలో భూత్ అధ్యక్షులు బిజెపి జెండా ఎగురవేసిన అనంతరం భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ 1 ఆఫీస్ వద్ద బిక్షపతి చారి చేతుల మీదుగా జెండా ఎగరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా కార్యదర్శిలు లీల రవి నాయక్, విజయలక్ష్మి రాజు ముదిరాజ్, బిజెపి ప్రధాన కార్యదర్శులు ధ్యాసని తిరుపతిరెడ్డి ఇంద్రావత్ రవి నాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు చేవ్వ శ్రావణ్, బిజెపి మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షురాలు కుందనం లత శ్రీ, శాంతి కిరణ్ చారి, ఎస్టి మోర్చా అధ్యక్షులు శీను నాయక్,కార్యదర్శి లు ల్యాగా హరిత రెడ్డి, కసోజు అర్పిత రాధాకృష్ణ చారి, ఓబీసీ మోర్చా నాయకులు విక్కీ సాగర్, బీజేవైఎం యువ నాయకులు మన్నెం రవీందర్ రెడ్డి, మణిదీప్ చారి బిజెపి కార్యదర్శులు రవీందర్ గౌడ్, అనిల్ కుమార్, రమేష్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, రాంగోపాల్, ఆకుల రాజు, రమేష్ యాదవ్, కలకొండ శ్రీనివాస్, చారిబూత్ అధ్యక్షులు లిక్కి కృష్ణారెడ్డి, మురళీకృష్ణ చారి, రుద్ర వెంకటేష్, కోట్ల గోపాల్, భాస్కర్, చిరంజీవి, భాస్కర్ చారి,అరవింద్ జైపాల్ రెడ్డి, నవీన్ బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆడపిల్ల పుట్టిదని భార్యను వద్దుటున్న కసాయి భర్త

మెదక్ ఏప్రిల్ 06(ప్రజాకలం ప్రతినిధి ) ఆడపిల్ల పుట్టిదని భార్యను కాపురానికి వద్దుటున్న ప్రభోదుడు. ఈ విషయంపై మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిఎస్పీకి పిర్యాదు చేశారు. మెదక్ జిల్లా పరిధిలో ఒక వివాహిత మహిళ అదనపు కట్న వేధింపులు ఎదుర్కొంటూ పోలీసులను ఆశ్రయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, మామిండ్ల సురభి అనే మహిళకు 2023 ఫిబ్రవరి 1న బోయిన్ పల్లి లోని చందన గార్డెన్స్లో కుటుంబ సభ్యుల సమక్షంలో



మామిండ్ల రాహుల్తో వివాహం జరిగింది. వివాహ సమయంలో సుమారు 15 లక్షల రూపాయల నగదు, బంగారం, ఇతర సామాగ్రిని కట్నంగా ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. వివాహం జరిగిన మూడు నెలల తరువాత నుంచే అదనపు కట్నం కోసం భర్త రాహుల్, అతని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు వేధింపులకు గురి చేసినట్లు సురభి ఆరోపించారు. అంతేకాకుండా, తన జీతం నుండి ప్రతి నెల రూ.25,000 ఇచ్చినా కూడా నాకు వేధింపులు ఆగలేదని ఆమె తెలిపారు. ఇటీవల తనకు ఆడపిల్ల పుట్టిందని సాకుతో తనను ఇంటి నుంచి బయటకు పంపించారని బాధితురాలు తెలిపారు. ప్రస్తుతం ఆమె తన చిన్నారితో కలిసి తల్లిదండ్రుల వద్ద ఉంటున్నానని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ పెద్దలు మధ్యవర్తిత్వం చేసినా కూడా సమస్య పరిష్కారం కాలేదని,ఈ ఘటనపై అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆమె కోరారు.

## అనాజీపూర్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ నిర్మల ఇస్తారీ.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 06:

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నిర్మల ఇస్తారి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోడు హనుమంతు ఇంటి నుండి చింతలపా నాది రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత రవి, స్వామి, సత్యనారాయణ, మేఘన రాజు తదితరులు పాల్గొన్నారు.



## నీటి కొరత లేకుండా కృషి చేస్తాం

### - సర్పంచ్ మద్దెల వనజ స్వామి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 06.

గౌడుగుపల్లి గ్రామంలో బీసీ కాలనీలోని ఇళ్లకు మిషన్ భగీరథ నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ మద్దెల వనజ స్వామి గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకుని పైప్లైన్ వేయించారు. దీంతో కాలనీ ప్రజలకు నీటి సమస్య నుంచి ఉపశమనం కలిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా నీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఉప సర్పంచ్ దుర్గని దీపిక, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, వార్డు సభ్యులు దుర్గని నర్సింలు, మంత్రి కర్ణాకర్, మద్దెల భాగ్యలక్ష్మి, సట లింగం, నల్ల నరేష్, మద్దెల మల్లేశ్, కుమారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

ఏప్రిల్ 06(ప్రజాకలం ప్రతినిధి ) ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని,జిల్లా వ్యాప్తంగా 518 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశంలో సివిల్ సప్లై అధికారులు, ట్రాన్స్ పోర్ట్ అధికారులు, వ్యవసాయ శాఖ




అధికారులతో పాటు, రైస్ మిల్లర్ల యాజమాన్లలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, ధాన్యం కొనుగోలు సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గన్ని బ్యాగులు, తూకం, తార్ఫాలిన్ కవర్లు, మొదలగు సామాగ్రి అందుబాటులో ఉండాలన్నారు. రైస్ మిల్లు యజమానులు హమాలీని, రవాణా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైస్ మిల్లులో అన్లోడింగ్ ప్రక్రియ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్ యజమాన్యాలకు సూచించారు. యాసంగి సీజన్ సిఎంఆర్ ను కూడా త్వరగా చేయాలని సూచించారు. తూనికల కొలతల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, రైస్ మిల్లుల్లో ధాన్యం తూకం కొలతలను తనిఖీ చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ఫీల్డ్ సప్లై మేనేజర్ జగదీష్, జిల్లా కోపరేటివ్ అధికారి కరుణాకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, రైస్ మిల్లుల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడిని దారుణంగా హత్య చేసిన స్నేహితులు

### మృతుడు మహమ్మద్ నజీర్
### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బాలాపూర్ సీఐ సుధాకర్

మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

స్నేహితుడిని దారుణంగా స్నేహితులు హత్య చేశారు. పాత కక్షలు నేపథ్యంలో స్నేహితులే స్నేహితుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం వాదె-ఇ-సలేహీన్, షాహీన్ నగర్ కు చెందిన మహ్మద్ నసీర్ ( 22) ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తుంటాడు. ఈ నెల 5న రాత్రి 9 గంటలకు, అతని ఇంట్లో ఉండగా, అతని స్నేహితులు మహ్మద్ దస్తగిర్ , మహ్మద్ సుబానుద్దీన్ అతని వద్దకు వచ్చి, దావత్



చేసుకుందామని రావాలని చెప్పి, యాక్టివా వాహనంపై తీసుకెళ్లారు. 6న రాత్రి 12 గంటల సమయంలో, హబీబ్ హోటల్, వాదే-ఇ-సలేహీన్ మెయిన్ రోడ్ సమీపంలోని ఓపెన్ ప్లాట్‌లో మహ్మద్ నసీర్ ను కత్తులతో దారుణంగా పొడిచి చంపినట్లు అదే కాలనీకి చెందిన ఒక బాలుడు ఫిర్యాదుదారుడికి సమాచారం అందించాడు. వెంటనే ఫిర్యాదుదారు సంఘటనా స్థలానికి చేరుకుని జనం గుమిగూడారు. మృతుడు రక్తపు మడుగులో పడి ఉన్నాడు.

సిమెంట్ ఇటుకతో కొట్టడం వల్ల తలకు బలమైన గాయాలతో పాటు, మృతుడి శరీరంపై అనేక కత్తిపోట్లు కనిపించాయి. మృతుడికి మెడ పొత్తికడుపుపై ఐదు నుండి ఆరు కత్తిపోట్లు ఉన్నాయి, విచక్షణ రహితంగా పొడిచి పొడిచి చంపినట్లు తెలుస్తుంది. మృతుడి స్నేహితులు మహ్మద్ దస్తగిర్, మహ్మద్ సుబానుద్దీన్, మహ్మద్ ఇలియాస్, మహ్మద్ నదీమ్ ఖాన్ అనే వ్యక్తులు సాధారణ ఉద్దేశ్యంతో మద్యం సేవించి, వ్యక్తిగత కక్షల కారణంగా మృతుడిపై దాడి చేసి విచక్షణా రహితంగా ఇటుకతో కొట్టి, కడుపులో మెడపై కత్తితో పొడిచి చంపినట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు.

నిందితులపై చట్ట ప్రకారం అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆహార భద్రతపై అవగాహన పెంపొందించాలి- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 06:( ప్రజా కలం):

ఆహార భద్రతలో భాగంగా ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా ఆహార పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో అవగాహన సదస్సులు, లైసెన్స్ మేళా, ఫుడ్ స్టాళ్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహారంలో కల్తీలపై లైవ్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో "పండ్లను కృత్రిమంగా పక్వం చేయుటకు సరైన మార్గం" అనే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి, వారికి సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆహార వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందుతూ, ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కల్తీ ఆహారం బారినపడకుండా ఆహార పదార్థాలు కొనుగోలు చేసే ముందు నాణ్యత, ఎక్స్పైరీ తేదీలను పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాలు ఉ



న్నట్లయితే తక్షణమే ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కల్తీ లేని ఆహార పదార్థాల విక్రయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు "ఆరోగ్య వారోత్సవం" నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రజలు ఆహార సంబంధిత ఫిర్యాదుల కోసం 9908978790 / 9985600602 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు అమృత, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతుల భూమి కాజేస్తున్న బడా పెత్తందారులు

### -ఫిర్యాదు చేసిన రైతులను పట్టించుకోని సంగారెడ్డి జిల్లా కలెక్టర్.
### -రాష్ట్ర ఉన్నత అధికారుల ప్రోత్సాహం తో ఎస్టీ రైతుల పై నిర్లక్ష వైఖరి అవలంబిస్తున్న జిల్లా అధికారులు.
### -రాష్ట్ర లంబాడి హక్కుల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్.



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 06( ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలం వనంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 57 లో గల 24 ఎకరాలు 26 గుంటల పట్టా భూమి, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన లంబాడి వంశస్థుల భూమి తాత ముత్తాతల నుండి సాగు చేస్తూ జొన్న, కుసుమ, కంది మొదలైన పంటలు పండించి కొంటున్నారు. ఈ పట్టా భూమి దాదాపు 56 మంది చిన్న రైతుల పేరు మీద ఉంది, ఈ భూమి పై కన్నేసిన బడా పెత్తందారు వెంకటేశ్వర్ రావు, ఈ భూమి పక్కన తనకు ఉన్న వంద పైచిలుకు భూమి కి అనుకోని ఉన్న ఈ చిన్న ఎస్టీ రైతుల భూమి పై కన్ను పడి తమిళనాడు మాజీ గవర్నర్ పీస్ రామ్ మోహన్ రావు మా మేన మామ అని, డీజీపీ వాళ్ల చుట్టం అని, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ బంధువు అని చెప్పి ఈ చిన్న రైతుల భూమి కబ్జా చెయ్యడానికి చూస్తున్నారని అని రైతుల ఆవేదన చెందుతున్నారు.రైతులు బాధ చెప్పడానికి అని కలెక్టర్ ఆఫీస్ కి వస్తె, నిర్లక్ష్యంతో వ్యవహరించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ అని అన్నారు గిరిజన రైతులు తమ బాధను చెప్పడానికి ఏమి చెయ్యాలో అర్థం కాక మీడియా నీ ఆశ్రయించడం జరిగింది.లంబాడి రైతులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసి మా తాతలు నుండి సంక్రమించిన భూమిని కాపాడాలి అని కోరినారు. రాష్ట్ర లంబాడి హక్కుల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ మా లంబాడీల పట్టా భూమిని ఎవరైనా కాజెయ్యడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదు అని అవసరం అయితే రాష్ట్ర స్థాయిలో ఎస్టీ లను ఏకం చేసి ఉద్యమిస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోజ్యానాయక్ తండా రైతులు బోజ్యానాయక్, మాజీ గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్, గణేష్, దేవుల, రమేష్, శంకర్ నాయక్ , జీవులు, శక్రియ మొదలగు రైతులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం జగ్గన్నా అంటే..

# నేనున్నాను అని భరోసా కల్పించిన జగ్గారెడ్డి.

### -- నాకు బతకాలని ఉంది... ప్రాణాలు కాపాడండి
### అన్నా అంటూ తల్లిదండ్రులతో కలిసి వచ్చి జగ్గారెడ్డిని అడిగిన ఒక అమ్మాయి..
### --ఏమైంది అంటూ ఆ అమ్మాయిని వివరాలు అడిగిన జగ్గారెడ్డి.



**సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 06( ప్రజా కలం):**

వివరాల్లోకి వెళితే మాది సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామం. నాకు క్యాన్సర్ కి తమ్ముడి లాంటి వ్యాధి వచ్చింది.

ఇప్పటివరకు దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చు చేశాం. ఇక మా వద్ద డబ్బులు లేవు. మరో 5 లక్షల రూపాయలు అయితే చికిత్స పూర్తవుతుంది. ఈ వ్యాధి నయమవుతుంది అని డాక్టర్లు చెప్పారు. నన్ను కాపాడండి అన్నా అంటూ జగ్గారెడ్డికి వివరించిన అమ్మాయి..



ఆయన వెంటనే స్పందించి ప్రస్తుతం ఏ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు? ఇంకా ఎన్ని రోజులు ట్రీట్మెంట్ ఇవ్వాలని వివరాలు అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి.. అధైర్య పడొద్దని.. మిగతా చికిత్స కోసం ఖర్చు అయ్యే 5 లక్షల రూపాయలు తాను అందిస్తానని, భరోసా ఇచ్చిన జగ్గారెడ్డి.. ప్రతి పేదవాడి కోసం ప్రతి శనివారం తన ఇంటి వద్ద ప్రజల బాధలు తెలుసుకొని, వారికి సాయం అందించేలా జగ్గారెడ్డి నిర్వహించే దర్బార్ కార్యక్రమానికి వచ్చి తన బాధని చెప్పుకున్న అమ్మాయి. చికిత్సకయ్యే 5 లక్షల రూపాయలు ఇస్తానని జగ్గారెడ్డి చెప్పడంతో ఆయనకు కృతజ్ఞతలు చెప్పి వెళ్ళిపోయిన అమ్మాయి, ఆమె తల్లిదండ్రులు.. ఆయన ఈ విధంగా ఎంతోమంది పేదవారికి ఆర్థిక సహాయం చేస్తున్నారు.




# స్టేజీలపై ఆపకుండా ఫ్లైఓవర్ లపై వెళ్తున్న బాన్సువాడ డిపో బస్సులు,

### -పట్టించుకోని ఆర్ టి సి అధికారులు

ప్రజా కలం ప్రతినిధి ఏప్రిల్ 06 మెదక్ తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ప్రయాణికుల గమ్యస్థానాలు చేర్చేందుకు ఆర్టీసీ వేలాది సంఖ్యలో బస్సులు నడుపుతున్నది.ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని బాన్స్ వాడ డిపో బస్సులు వ్యవహారం సపరేట్గా ఉంది. బాన్సువాడ నుండి సంగారెడ్డి మీదుగా సికింద్రాబాద్. వెళ్లే బస్సులు నడుపుతున్నప్పటికీ ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బాన్సువాడ డిపో డ్రైవర్, కండక్టర్లు నిర్లక్ష్యంతో బస్సులు స్టేజీలపై పోకుండా వారి ఇష్ట రాజ్యాంగ ఫ్లైఓవర్ బ్రిడ్జిలపై వెళ్తున్నారు. అల్లాదుర్గం డాగ్ బంగ్లా, మాసంపల్లి, బాచేపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ లపై బస్సులు వెళ్లడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.గంటల తరబడి బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సంబంధిత బాన్సువాడ డిపో మేనేజర్ కు పలుమార్లు ఫోన్లు చేసిన స్పందించకపోవడం గమనించదగ్గవిషయం. నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని స్టేజీలు ఉన్నచోట బస్సులు ఆపి ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. స్టేజీలు ఉన్నచోట బస్సులను ఆపాలని ప్రయాణికులు ఆర్టీసీ రీజినల్ మేనేజర్లను కోరుతున్నారు.

# కంటోన్మెంట్ లో సామాన్యుల పై పెను భారంగా పన్ను

### ఒక శాతంకు కుదించాలని వికాస్ మంచ్ డిమాండ్

**కంటోన్మెంట్: ఏప్రిల్ 6: ప్రజాకలం ప్రతినిధి**

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో టీపీటీ పన్ను సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని కంటోన్మెంట్ వికాస్ మంచ్ జనరల్ సెక్రటరీ సంకి రవీందర్ బాబు ఆరోపించారు. ముప్పై ఏళ్ల క్రితం నాటి పాత చట్టాలను బోర్డు అధికారులు అమలు చేస్తూ సామాన్యుల పై పెను భారాన్ని మోపుతున్నారని వికాస్ మంచ్ నేతలు ఆరోపించారు. 5 శాతం పన్నును ఒక శాతం కు తగ్గించాలని కోరుతూ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేదికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.మరో వైపు జీహెచ్ఎంసీలో ఈ పన్ను తక్కువ ఉంటే కంటోన్మెంట్ లో 5 శాతం ఉందని తెలిపారు.హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్నా.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ వాసులకు మాత్రం పన్ను భారం తప్పడం లేదన్నారు.ఆస్తి బదిలీ పన్ను విషయంలో బోర్డు అనుసరిస్తున్న తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తము అవుతోందన్నారు..1989లోసుమారు 37 ఏళ్ల క్రితం నాటి నోటిఫికేషన్‌ను సాకుగా చూపిస్తూ నేటికీ అదే ఐదు శాతం పన్ను వసూలు చేయడం సరి కాదన్నారు.ఇదే విషయంను కంటోన్మెంట్ వికాస్ మంచ్ సీఈఓ దృష్టికి తీసుకువెలాగా ఆయన సానుకూలంగా స్పందించారని వివరించారు. ఇప్పటి కైనా టీపీటీ ఒక శాతంకు తగ్గించి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.





## రైతుల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

# నీరు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ధర్నాలే

### మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ ఏప్రిల్ 06(ప్రజాకలం ప్రతినిధి ) సింగూర్ ప్రాజెక్ట్ నుంచి మెదక్ జిల్లా ఘనపూర్ ఆయకట్టకు వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ .సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆయకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు. ఘనపూర్ ఆయకట్టు కింద పంటలు ప్రస్తుతం కీలకమైన పట్ట దశలో ఉండగా నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రాప్ హాలిడే ప్రకటించక ముందే రైతులు పంటలు వేసుకున్నారని, ఆలస్యంగా ప్రకటించడం వల్ల వారు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా పంట చేతికి వచ్చే ఈ సమయంలో ఒక తడి నీరు అందిస్తే పంటలు కాపాడుకోవచ్చని వారు పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆనకట్టకు వెంటనే 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు నీటి విడుదల విషయంలో ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సునీత లక్ష్మారెడ్డి సింగూర్ నుంచి ఘనపూర్‌కు నీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి సింగూర్ వద్ద పరిశీలన అనంతరం నీటిని విడుదల చేసినప్పటికీ, వెంటనే మంజీరా వద్ద నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం అన్యాయమని ఆమె విమర్శించారు. మెట్రో వాటర్ వర్క్స్ వద్ద ఫైల్ తిరస్కరణ పేరుతో నీటి విడుదలను ఆపడం సమంజసం కాదని వారన్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు సింగూర్ ప్రాజెక్ట్‌తో సంబంధం లేదని స్పష్టం చేశారు.రైతుల పంటపొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని, స్థానిక ఎమ్మెల్యేకు ఈ పరిస్థితి కనిపించడం లేదని వారు ప్రశ్నించారు. మంజీరా నది వరకు వచ్చిన నీటిని ఘనపూర్ ఆనకట్టకు తీసుకురావడానికి శక్తి లేదా అని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కష్టాలను గుర్తించాలని, పంట వేసే ముందు క్రాప్ హాలిడే ప్రకటించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని వారు తెలిపారు. పంటలు వేసిన తర్వాత క్రాప్ హాలిడే ప్రకటించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సింగూర్ నుంచి ఘనపూర్‌కు వెంటనే 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరుతూ, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. లేనిపక్షంలో రైతులతో కలిసి హైదరాబాద్‌లోని హెచ్ఆర్సీని ఆశ్రయిస్తామని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యకురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిండ్ల. ఆంజనేయులు, కో కన్వీనర్ లు గడ్డమీద. కృష్ణ గౌడ్,లింగారెడ్డి మెదక్,హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.ఆంజ గౌడ్, సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు బట్టి. ఉదయ్,జుబెర్ అహ్మద్,గౌస్,మాజీ కౌన్సిలర్ లు మాయ. మల్లేశం,ఆర్కే. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు, మెదక్, పాపన్నపేట్, హవెలిఘనపూర్ మండల నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్ కు చెందిన కురుమ నాగమణి మల్లయ్య దంపతులకు ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో సోమవారం చైర్మన్ పద్మ శ్రీకాంత్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా లింగారెడ్డిపేట లో నిర్మించి ఇవ్వలేదని, అర్హులందరూ మదన్మోహన్రావు సహకారంతో సొంతింటి కలను నెరవేర్చుకుంటు న్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఇన్నాళ్లపాటు సరైన ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా మని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను అందించి తమ సొంతింటి కలను సాకారం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుపతి, దశరథం, గఫర్, శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, సాయిరాం, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్ అందజేసిన మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పురపాలక సంఘ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన బుజ్జిగారి మమతకు సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మమత అనారోగ్యానికి గురి కావడంతో మెరుగైన చికిత్స చేయించడానికి వైద్య ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సీ ఎం ఆర్ ఎఫ్ మంజూరు చేయించార న్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేని అన్ని వర్గాల పేదలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అండగా నిలుస్తూ సహకారం అందిస్తున్నారన్నారు. అనంతరం చెక్ అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దశరథం,తిరుపతి, గఫర్, శ్రీధర్,చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయంలో ఆధార్ సేవలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి తపాలా కార్యాలయం



లో ఆధార్ కేంద్ర సేవలు అందిస్తున్నారని కామారెడ్డి పోస్టల్ ఇన్స్పెక్టర్ సుజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని నెలలుగా సాంకేతిక సమస్య తో ఆధార్ కేంద్రం సేవలు ప్రజలకు అందలేవన్నారు. ప్రస్తుతం ఆ సమస్యలను అధిగమించి ఆధార్ నమోదు, పేరు, చిరునామా మార్పు సేవలు అందు బాటులోకి తెచ్చామని ఆయన తెలిపారు. కొత్త ఆధార్ నమోదు, వేలిముద్రల సేకరణ, ఇతర వివరాల నవీకరణ కొరకు కావలసిన పత్రాలు తెస్తే సులువుగా లావాదేవీ పూర్తి చేసుకోవచ్చని ఆయన సూచించారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



ఎల్లారెడ్డి ఎప్రిల్ 6 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీ చౌక్ లో భారతీయ జనతా పార్టీ నేతలు పార్టీ జెండా ఎగరవేసి 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజేష్, రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శంకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలి

### - బి.భాస్కర్, ఏఐకేఎంఎస్ జాతీయ కార్యదర్శి









గుంటూరు ఏప్రిల్ 6(ప్రజా కలం ప్రతినిధి)

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐకేఎంఎస్ జాతీయ కార్యదర్శి బి. భాస్కర్ పిలుపునిచ్చారు. గుంటూరులో రెండో రోజు జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ జనరల్ కౌన్సిల్లో భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ సర్కార్ ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తూ దేశంలోని రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని నిట్ట నిలువునా మోసం చేస్తున్నదని విమర్శించారు. 75 లక్షల కోట్ల విలువ కలిగిన వ్యవసాయ రంగాన్ని వారికి అప్పగించడానికి మోదీ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతూ రైతాంగ ఆత్మహత్యలకు గురి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ హయాంలో సుమారు రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీనిచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని నిట్ట నిలువునా దగా చేసిందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గి దేశ వ్యవసాయ రంగాన్ని మరింత నాశనం చేయడానికి పూనుకుందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవడానికి, రైతాంగాన్ని కాపాడుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కూలీల, కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీలింగు, మిగులు, బంజరు, పోరంబోకు భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల ఎకరాల వ్యవసాయ భూములను ఎకరా 99 పైసలకే కార్పొరేట్ కంపెనీలకు చంద్రబాబు కూటమి ప్రభుత్వం అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ జనరల్ కౌన్సిల్లో ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు పీ. టాన్యా, రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు టి. ప్రకాష్ , యు.గనిరాజు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు కే.విశ్వనాథ్ తదితరులు ప్రసంగించారు. ఈ జనరల్ కౌన్సిల్లో ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు కే. దూలయ్య, డిపి పోలయ్య , బి. కూర్మా రావు ,, డి గంగారెడ్డి, ఎల్ భీమన్న , ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు ఆరేళ్ల కృష్ణ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎన్వి కృష్ణ, ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భీమశంకర్, మన్యం రాజు, కూర్మారావు, సరళ, పాపయ్య, సుగ్గిరెడ్డి బృందం విప్లవ గీతాలు ఆలపించారు. డప్పు డాన్సులుతో , ఆటపాటలతో, కోలాటాలతో అలరించారు. చివరిగా అంతర్జాతీయ శ్రామిక గీతం ఆలపించడంతో జనరల్ కౌన్సిల్ విజయవంతంగా ముగిసింది.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమన్వయంతో పని చేయాలి - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





సంగారెడ్డి, (ప్రతినిధి ఏప్రిల్ 06:(ప్రజా కలం): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న "హెల్త్ వీక్" కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేసి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. జిల్లాలో ఆరోగ్య సేవల బలోపేతం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు లక్ష్యంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న "హెల్త్ వీక్" కార్యక్రమాలపై సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్స్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, మెడికల్ మరియు నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. హెల్త్ వీక్ సందర్భంగా రోజువారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, జిల్లా స్థాయి కార్యాచరణ, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలపై సమీక్షించి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 11 వరకు జరగనున్న హెల్త్ వీక్ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే ర్యాలీలను విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాలని సూచించారు. హెల్త్ వీక్లో భాగంగా ఏప్రిల్ 6 ఆహార భద్రత దినం, 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, 8 న సురక్షిత తల్లి దినం, 9న ఎయిడ్స్ అవగాహన ఌ నివారణ దినం 10 న హోమియోపతి, ఆయుష్ దినం ఏప్రిల్ 11 న ఔషధ నియంత్రణ బలోపేత దినం కార్యక్రమాల సందర్భంగా సంబంధిత అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాలపై ఫోటోలు, వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డీఎంఅండ్ హెచ్ ఓ వసంత్ రావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ కవిత, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ నాగనిర్మల, డాక్టర్ శశాంక్ ,డీడబ్ల్యూ లలిత కుమారి, డ్రగ్స్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ, జైలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

### - వడదెబ్బ నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





సంగారెడ్డి, (ప్రతినిధి ఏప్రిల్ 06:( ప్రజా కలం):

వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉ న్నందున ముందుగానే చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ హీట్ వేవ్ ఉష్ణోగ్రతల నివేదికను జిల్లా అధికారుల గ్రూపులో షేర్ చేయాలని సీపీఓను ఆదేశించారు. కార్మికులు, సాధారణ ప్రజలు ఎండల వల్ల ఇబ్బందులు పడకుండా లేబర్ అడ్డాలు, పని ప్రదేశాల్లో తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని అన్ని బస్తీ దవాఖానాలు, పీహెచ్సీలు, సీహెచ్సీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను సమృద్ధిగా నిల్వ ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గురుకులాలు, వసతి గృహాలలో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో 100--200 ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చర్యలు చూసుకోవాలని పంచాయతీ సెక్రటరీలకు సూచనలు ఇవ్వాలని డీపీఓకు ఆదేశించారు. వడదెబ్బ నివారణపై "ఏం చేయాలి -- ఏం చేయకూడదు" అనే అంశాలపై విస్తృత ప్రచారం చేయాలని, అన్ని సబ్ సెంటర్ల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు సలహాలు అందించాలని సూచించారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలు, ఉ పాధి హామీ కార్మికులు, పరిశ్రమలలో పని చేసే వారు, భవన నిర్మాణ కార్మికులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పని ప్రదేశాలు, బస్టాండ్లు, పరిశ్రమల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తమ పరిధిలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా వడదెబ్బ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ప్రావీణ్య కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.





## జప్తి జాన్కంపల్లి లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట) ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట్ మండలం బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు, ఐటీ సెల్ నవీన్, సాయిలు, సంగమేష్, పద్మయ్య, బాలు, సాయిబాబా, వీరయ్య, సతీష్, లక్ష్మయ్య, సాయిలు, శ్రీకాంత్, కార్తీక్, దత్తు, కుమార్, శ్రీను, చింటూ, నర్సింలు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోను సన్మానించిన బీఎస్పీ నాయకులు...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ఆర్ డి ఓ



ప్రభాకర్ ను పట్టణంలోని ఆయన కార్యాలయంలో సోమవారం స్థానిక బీఎస్పీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మర్రి సాయిబాబు, కామారెడ్డి జిల్లా బీసీ నాయకులు లింగమయ్య, బీసీ నాయకులు పల్ల రాజు, సామాజిక కార్యకర్త మంగలి సాయిలు, మౌలాన్ ఖేడ్ ఉప సర్పంచ్ పర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి:

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హేమావతి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 06.

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు



స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా పరిశీలించి, సంబంధిత శాఖల జిల్లా అధికారులకు పంపించారు. వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించి నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 216 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద ప్రతి శాఖకు అప్పగించిన కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు కోహెడ మండలం చెంచల్ చెరువుపల్లి గ్రామానికి చెందిన బికెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ జె. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు శ్రీనిధి ద్వారా రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయం చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్, డీఆర్డీ నాగరాజమ్మ, డీఆర్డీ జయదేవ్ ఆర్య, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మోదీ హటావో - ఓబీసీ బచావో

# బీసీలు ఓట్ల యంత్రాలా..?

## - అధికారంలో భాగస్వామ్యం ఎప్పుడూ..?

## - పీసీసీ మాజీ చీఫ్ వి. హనుమంతరావు

**ఏప్రిల్ 13న మహబూబ్‌నగర్ నుంచి మోదీ హటావో-ఓబీసీ బచావో నినాదంతో వీహెచ్ ప్రచార యాత్ర ప్రారంభం**

హైదరాబాద్, ఏప్రిల్ 6(ప్రజా కలం ప్రతినిధి)

పీసీసీ మాజీ చీఫ్ వి. హనుమంతరావు (వీహెచ్) కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీను లక్ష్యంగా చేసుకుని “మోదీ హటావో – ఓబీసీ బచావో” నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. దేశంలో బీసీలను కేవలం ఓట్ల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారని, అధికారంలో వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వడంలేదని ఆరోపించారు. మోదీ ప్రభుత్వ నిర్ణయాలపై మోహన్ భగవత్ ప్రభావం ఉందని పేర్కొంటూ, ఆరెస్సెస్ ఆలోచనలు దేశ ఐక్యతకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని విమర్శించారు. “బీసీలు ఓట్లేసే యంత్రాలేనా.. మేం అధికారంలోకి రావడానికి పనికిరామా..” అంటూ ప్రశ్నించారు. తమ హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధమయ్యామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తానని తెలిపారు. ఏప్రిల్ 13న మధ్యాహ్నం 12 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి ఈ ప్రచార యాత్రను ప్రారంభిస్తానన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని వీహెచ్ డిమాండ్ చేశారు. కులగణన లేకుండా బీసీలకు న్యాయం జరగదని, ప్రస్తుతం కేంద్రం చేపడుతున్న గణనలో బీసీల ప్రస్తావన లేకపోవడం అన్యాయమని అన్నారు. సామాజిక మార్పు సాధనలో విద్య ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ జ్యోతిరావు ఫూలే ఆలోచనలను ప్రస్తావించారు. అదే దారిలో బి.ఆర్. అంబేద్కర్ ముందుకు సాగారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయిన వెంటనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని, కేంద్ర ప్రభుత్వ చర్యలను తెలంగాణలో బలంగా ఎదుర్కొంటామని వీహెచ్ స్పష్టం చేశారు.



## మార్వాడీల బంగారం షాపులకు అనుమతులు నిలిపివేయాలి: పిడమర్తి రవి

హైదరాబాద్, ఏప్రిల్ 6(ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్రంలో మార్వాడీల అరాచకాలు రోజురోజుకు పెరుగుతు న్నాయని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎంఆర్వోలు మార్వాడీల కు కొత్తగా బంగారం షాపులకు అనుమతులు ఇవ్వకూడదని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, వరంగల్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలను ప్రస్తావిస్తూ, రెండు చోట్ల మహిళపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలంటే ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని, అందుకోసం అవసరమైతే వ్యాపార అనుమతుల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని పిడమర్తి రవి పేర్కొన్నారు.



# ఉచితంగా సమగ్ర ఆరోగ్య సేవలు

## - ప్రజలకు అందుబాటులో సాధారణ వైద్యం నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ వరకు సేవలు

హైదరాబాద్, ఏప్రిల్ 6(ప్రజా కలం ప్రతినిధి)

ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఉచితంగా సమగ్ర వైద్య సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ మనోజ్ రెడ్డి తెలిపారు. ముషీరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సేవలు, పిల్లల టీకాలు, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి పలు సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. సాధారణ ఓపీ సేవల కింద జ్వరం, దగ్గు, జలుబు, శరీర నొప్పులు, థైరాయిడ్ సమస్యలు, రక్తపోటు, మధుమేహం, చెవి సమస్యలు, కంటి సమస్యలు, విరేచనాలు, వాంతులు వంటి సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రోగులకు అవసరమైన మందులు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు ఉచిత ల్యాబ్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో CBP, LFT, RFT, FBS, PLBS, థైరాయిడ్ ప్రొఫైల్, విటమిన్ డీ12, విటమిన్ D3, HbA1C, RA ఫ్యాక్టర్, సీరమ్ కాల్షియం, బ్లడ్ గ్రూపింగ్, HIV, VDRL, డెంగ్యూ, మలేరియా, CRP, ESR, చికున్గున్యా, టైఫాయిడ్ పరీక్షలు ఉన్నాయి. గర్భిణీ స్త్రీలకు ఉచిత ANC చెకప్‌లు, అవసరమైన మందులు, ల్యాబ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పిల్లలకు అవసరమైన అన్ని రకాల టీకాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. 30 సంవత్సరాల పైబడిన వారికి NCD స్క్రీనింగ్ నిర్వహిస్తూ రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్తన క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్ వ్యాధులను గుర్తించే పరీక్షలు చేస్తున్నారు. టిబి పరీక్షలు మరియు ఉచిత మందులు, కుష్టు వ్యాధి స్క్రీనింగ్ మరియు చికిత్స కూడా అందిస్తున్నారు. టెలీమెడిసిన్ సేవల ద్వారా నిపుణులైన వైద్యులతో ఉచిత ఆన్‌లైన్ కన్సల్టేషన్ సౌకర్యం కల్పించారు. టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్య సమస్యలకు సైకియాట్రిస్ట్‌లతో సంప్రదింపులు చేసుకోవచ్చు. గర్భిణీ స్త్రీల కోసం 102 అంబులెన్స్ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ప్రతి గురువారం వృద్ధులకు ప్రత్యేక జీరియాట్రిక్ ఓపీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఉచిత యోగా శిక్షణ కూడా అందిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# ముంపు కష్టాలకు చెక్

**-చెరువుల పునరుద్ధరణపై హైడ్రా, సీఎంసీ నజర్**

**- క్షేత్రస్థాయిలో సున్నం చెరువు, తమ్మిడికుంటలను పరిశీలించిన కమిషనర్లు**

**- వరద కాలువల అనుసంధానమే లక్ష్యంగా ప్రణాళికలు**

**- ఆక్రమణల తొలగింపు, రోడ్ల విస్తరణపై ప్రత్యేక ఫోకస్**



హైదరాబాద్ , ఏప్రిల్ 6 (ప్రజాకలం):

భాగ్యనగరంలో వర్షపు నీరు సాఫీగా చెరువుల్లోకి చేరేలా ఇన్‌లెట్లను అభివృద్ధి చేసే పనులను హైడ్రా వేగవంతం చేసింది. సోమవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజన క్షేత్రస్థాయిలో పర్యటించి మాధాపూర్‌లోని సున్నం చెరువు, తమ్మిడికుంట పరిసరాలను పరిశీలించారు. వరద నీరు నేరుగా చెరువుల్లోకి చేరేందుకు వీలుగా ఉన్న ఫీడర్ ఛానళ్లను అనుసంధానించడంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. బోరబండ బస్తీ, ఎన్‌ఆర్‌ఆర్ పురం ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటిని సున్నం చెరువులోకి మళ్లించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్లు సమీక్షించారు. డ్రైనేజీ నీరు విడిగా వెళ్లేలా, కేవలం వర్షపు నీరు మాత్రమే ఇన్‌లెట్ల ద్వారా చెరువులోకి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇదే క్రమంలో హైటెన్షన్ వైర్ల కింద ఉన్న రోడ్డు విస్తరణ, చెరువు అవుట్‌లెట్ల సామర్థ్యం పెంచడంపై చర్చించారు. భారీ వర్షాల సమయంలో ఐటీ హబ్, కొండాపూర్ నుంచి వచ్చే వరదతో శిల్పారామం పరిసరాలు జలమయం కాకుండా ఉండాలంటే తమ్మిడి కుంట ఇన్‌లెట్ల అనుసంధానం అత్యవసరమని అధికారులు గుర్తించారు. అవసరమైతే ఎస్ఎన్‌డీపీ ద్వారా ఈ కాలువలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. చెరువుల ఆక్రమణల తొలగింపుతో పాటు వాటి పూర్తి స్థాయి పునరుద్ధరణకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని ఇరువురు కమిషనర్లు స్పష్టం చేశారు.

# శ్మశానాలనూ వదలని కబ్జాదారులు..

## హైడ్రా ‘ప్రజావాణి’కి ఫిర్యాదుల వెల్లువ!



హైదరాబాద్, ఏప్రిల్ 6 (ప్రజాలం ప్రతినిధి):

భూకబ్జాదారుల ఆగడాలు హద్దుమీరుతున్నాయి. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములకే పరిమితం కాకుండా... శ్మశాన వాటికలను సైతం ఆక్రమణల బారిన పడేస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా నిర్వహించిన హైడ్రా ‘ప్రజావాణి’ కార్యక్రమంలో బాధితుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మొత్తం 53 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తక్షణ చర్యలకు అధికారులను ఆదేశించారు. మల్కాజిగిరి పాత నేరేడ్‌మెట్ న్యూ విద్యానగర్ కాలనీలో తాతముత్తాతల కాలం నుంచి వినియోగంలో ఉన్న శ్మశాన వాటికను కూడా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నం.153/1లో ఉన్న 7 గుంటల స్థలం రెవెన్యూ రికార్డుల్లో శ్మశానంగా ఉన్నప్పటికీ, దానిని ఇంటి స్థలాలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కుత్బుల్లాపూర్ మండలం మొగుల్ల చెరువు బఫర్ జోన్‌లోని 23 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణలను అరికట్టాలని స్థానికులు కోరారు. అలాగే శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లిలో ‘వసుంధర ఎస్టేట్స్’ పేరిట 1999లో వేసిన లేఅవుట్‌లో భారీ అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. 2.10 ఎకరాల భూమిని అక్రమంగా వ్యవసాయ భూమిగా చూపించి మళ్లీ విక్రయించారని బాధితులు పేర్కొన్నారు. పాత లేఅవుట్ ప్రకారం రోడ్లు, పార్కులను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. అత్తాపూర్ సమీపంలోని మొఘల్ కా నాలా ప్రాంతంలో మూసీ నదిని ఆక్రమించేందుకు రోజుకు సుమారు 50 ట్రక్కుల చెత్తను పోస్తున్నారని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

ఇక కూకట్‌పల్లి, బాలానగర్ పరిధిలో దేవాదాయ శాఖకు చెందిన సుమారు 59 ఎకరాల భూమిపై నకిలీ పత్రాలతో హక్కులు క్లెయిమ్ చేస్తున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. దాదాపు రూ.6,000 కోట్ల విలువైన ఈ భూమిని కాపాడాలని బాధితులు కోరారు. ఫిర్యాదులన్నింటినీ స్వీకరించిన కమిషనర్ రంగనాథ్, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలపై వెంటనే దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

# మహేశ్వరంలో అక్రమ నిర్మాణాలపై కొరడా

**- మహేశ్వరంలో అక్రమ నిర్మాణాలను జెసిబి తో కూల్చివేత**

**-సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలి లేకపోతే కఠిన చర్యలు**

**-మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**



మహేశ్వరం, ఏప్రిల్ 06, (ప్రజా కలం)

సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలి లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటా మని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరంలో సోమవారం రోజున గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో గ్రామ పంచాయతీ ద్వారా అనుమ తులు పొందకుండా నూతనముగా గృహ నిర్మాణం చేపడుతున్న గృహ నిర్మాణ యజమా నులకు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి అనుమతులు తీసుకొని నిర్మాణముల పట్టాలని తెలుపుతూ నోటీసు జారీ చేసి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేయాలని సూచనలు చేసి, మార్కింగ్ చేసిన తదుపరి కూడా సెట్ బ్యాక్ చేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండానే నూతన గృహ నిర్మాణాలు చేపడుతున్న వారి యొక్క గృహ నిర్మాణాలను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సుజాత అక్రమ గృహ నిర్మాణాలను జేసీబీ ద్వారా కూల్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో ఎవరైన నూతన గృహ నిర్మాణాలు చేపట్టదలచిన వారు తప్పకుండ గ్రామ పంచాయతీ అనుమతి పొంది, గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా సూచించిన కొలతల ప్రకారం రోడ్డు నుండి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేపట్టలని గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. సూచనలు పాటించని గృహ యజమానులపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి,కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి ,భవన కార్మిక సంఘం మండల అధ్యక్షులు జోరల శ్రీశైలం, మహేశ్వరం గ్రామ భవన కార్మిక సంఘం అధ్యక్షులు పెయ్యల రవి, ఉపాధ్యక్షులు ఖానపురం రాజు, సలేకుల పర్వతాలు,భవన కార్మిక సంఘం కార్యదర్శి స్వర్ణగంటి కన్నయ్య ,ఖానపురం చెన్నయ్య,కటికల శంకర్, ఆశనగారి నరసింహ,పంచాయతీ కార్యదర్శి సుజాత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com